RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి | సంపుటి : 2 సంచిక : 97 | బుధవారం, మే 15, 2024 | పేజీలు : 4

## తెలంగాణ ఎన్నికల అధికారులపై స్వల్ప లాఠీ ఛార్జ్

హైదరాబాద్: తెలంగాణలో మే 13న నాలుగో దశ లోక్ సభ ఎన్నికలు ముగిశాయి. అయితే ఎన్నికల సంఘం ఇస్తానన్నంత డబ్బు ఇవ్వకుండా తక్కువ ఇవ్వడంపై కొందరు తెలంగాణ పోల్ అధికారులు నిరసన తెలిపారు. తెలంగాణ స్టేట్ యూనైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ ప్రకారం టీచర్లకు నారాయణఖేడ్ సెగ్మెంట్ లో ప్రిసైడింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్(ఏపిఓస్)గా ఎన్నికల విధులను వేశారు. విధులు నిర్వహించిన తర్వాత వారికి రూ. 3150 ఇస్తామని చెప్పి చివరికి రూ. 2400 మాత్రమే చేతిలో పెట్టారని తెలిసింది. ఎన్నికల అధికారుల విధులు నిర్వహించింది స్థానిక టీచర్లు. తమ విధులకు పూర్తి చెల్లింపులను వారు డిమాండ్ చేయగా, అక్కడే ఉన్న పోలీసులు వారిపై స్వల్ప లాఠీ ఛార్జీ చేశారు. అయితే ఈ రచ్చను పరిష్కరించే దిశలో ఇద్దరు తహసిల్దారులు వారికి పూర్తి పేమెంట్ వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు.

# వారణాసిలో ప్రధాని మోడీ నామినేషన్

న్యూఢిల్లీ: ఉత్తర్ ప్రదేశ్‌లోని వారణాసి లోక్‌సభ నియోజకవర్గం నుంచి ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం తన నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, అయోధ్యలోని రామాలయ ప్రాణ ప్రతిష్టకు ముహూర్తం నిర్ణయించిన వేద పండితులు గణేశ్వర శాస్త్రి సమక్షంలో ప్రధాని మోడీ నామినేషన్ చేశారు. ప్రధాని మోడీ అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదిస్తూ పండిట్ గణేశ్వర శాస్త్రితోపాటు ఆర్ఎస్ఎస్ కార్యకర్త బైజ్‌నాథ్ పటేల్(ఓబిసి), లాల్‌చంద్ కుషావహ(ఓబిసి), సంజయ్ సొంకర్(దళిత వర్గం) నామినేషన్ పత్రాలపై సంతకాలు చేశారు. అనంతరం ప్రాని మోడీ జిల్లా మెజిస్ట్రేట్ కార్యాలయం నుంచి బలప్రదర్శనగా బయల్దేరారు. ఆయన వెంట పలువురు కేంద్ర మంత్రులు, ఎన్‌డిఎ నాయకులు ఉన్నారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఎల్‌జెపి(రాం విలాస్) అధ్యక్షుడు చిరాగ్ పాశ్వాన్, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, రాష్ట్రీయ లోక్ మోర్చ అధ్యక్షుడు ఉపేంద్ర కుషావహ తదితరులు ప్రధాని వెంట ఉన్నారు. నామినేషన్ వేయడానికి ముందు ప్రధాని మోడీ దశాశ్వమేధ్ ఘాట్‌లో గంగా నదికి పూజలు చేసి హారతి ఇచ్చారు.




నగరంలోని కాలభైరవ ఆలయాన్ని కూడా సందర్శించి పూజలు చేశారు. అనంతరం దశాశ్వమేథ ఘాట్ వద్ద మీడియాతో మాట్లాడుతూ గంగా మాత తనను నగరానికి ఆహ్వానించినట్లు తాను భావిస్తున్నానని మోడీ చెప్పారు. స్థానిక ప్రజలు తనను బనారస్ వాస్తవ్యుడిగా(వారణాసి ఒకప్పటి పేరు బనారస్) మార్చేశారని ప్రధాని భావోద్వేగంతో అన్నారు. కాశీ(వారణాసికి మరో పేరు)తో తన అనుబంధం విడదీయలేనిది, సరిపోల్చలేనిదని ప్రధాని అన్నారు. 2014లో తాను కాశీకి వెళ్లినపుడు తనను గంగా మాతనే ఆహ్వానించినట్లు భావించానని, అయితే పదేళ్ల తర్వాత గంగా మాత తనను తన ఒడిలోకి తీసుకున్నట్లు ఉందని ఆయన ఎక్స్ వేదికగా పోస్టు చేసిన ఒక వీడియోలో పేర్కొన్నారు. పదేళ్లు గడిచిపోయాయి..కాశీతో నా నఅనుబంధం మరింత బలపడింది. ఇప్పుడు ఇది నా కాశీ అని గర్వంగా చెప్పగలను. కాశీతో నా అనుబంధం తల్లీకొడుకుల బంధంగా భావిస్తున్నాను అంటూ ప్రధాని భావోద్వేగం చెందారు. ఇది ప్రజాస్వామ్యమని, ప్రజల ఆశీస్సులు కోరుతూనే ఉంటానని ఆయన చెప్పారు. ఏదేమైనా కాశీతో తన బంధం పూర్తి భిన్నమైనదని ఆయన తెలిపారు. 2014లో మొదటిసారి ప్రధాని అభ్యర్థిగా వారణాసి నుంచి పోటీ చేసి గెలుపొందిన నరేంద్ర మోడీ ఇప్పుడు మూడవసారి ఇక్కడి నుంచి పోటీ చేస్తున్నారు. ఏడవ దశ లోక్‌సభ ఎన్నికలలో భాగంగా జూన్ 1న వారణాసిలో పోలింగ్ జరగనున్నది. కాగా..సోమవారం రాత్రి ప్రధాని మోడీ వారణాసిలో అట్టహాసంగా రోడ్‌షో నిర్వహించారు.

## ఎపిలో ఎవరు సిఎం అయినా కలిసి పని చేస్తాం: రేవంత్



హైదరాబాద్: రేషన్ కార్డులు ఇచ్చేందుకు పరిమితి లేదని అది నిరంతర ప్రక్రియ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మంగళవారం రేవంత్ మీడియాతో మాట్లాడారు. కార్పొరేట్ విద్య, వైద్యంపై పూర్తి స్థాయి అధ్యయనం చేయాల్సి ఉందని, విద్యుత్ కోతలు కొందరు కావాలనే చేస్తున్నట్టు ఉందని, రేపటి నుంచి తాను సచివాలయానికి వెళ్తానని స్పష్టం చేశారు. ఎన్నికల ముందు వెళ్తే విమర్శలు వస్తాయనే వెళ్లలేదని, అత్యవసర అంశాలపై నిర్ణయాలకు నియమావళి అడ్డురాదన్నారు. హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా చేసే అవకాశం లేదని, హైదరాబాద్‌ను రెండో రాజధానిగా చేసిన తెలంగాణ ఆదాయం తగ్గదు అని రేవంత్ చెప్పారు. ఎపిలో ఎవరు సిఎం అయినా కలిసి పని చేస్తామని, రెండు రాష్ట్రాల మధ్య సమస్యలను పరిష్కరించుకుంటామని, ఎవరితోనూ తెలంగాణ ప్రభుత్వానికి వైరం ఉండదని తేల్చి చెప్పారు. సుహృద్భావ వాతావరణంలో చర్చించి పరిష్కరించుకుంటామని, తెలంగాణ ప్రయోజనాలే తనకు ముఖ్యమని రేవంత్ తెలిపారు.

## కవిత జ్యుడీషియల్ కస్టడీ మే 20 వరకు పొడిగింపు



న్యూఢిల్లీ: ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసుకు సంబంధించి భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) నాయకురాలు కె. కవిత జ్యుడీషియల్ కస్టడీని ఢిల్లీ కోర్టు మంగళవారం మే 20 వరకు పొడిగించింది. ఢిల్లీ లిక్కర్ ఎక్సైజ్ పాలసీ 2021-22కి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన ఆరో అనుబంధ ఛార్జిషీట్ పరిశీలనపై వాదనల విచారణను రూస్ అవెన్యూ కోర్టు మే 20కి వాయిదా వేసింది.

## బిజెపి సీనియర్ నాయకుడు సుశీల్ కుమార్ మోడీ ఇకలేరు



పాట్నా: బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి, బిజెపి సీనియర్ నాయకుడు సుశీల్ కుమార్ మోడీ(72) సోమవారం రాత్రి క్యాన్సర్ వ్యాధితో ఢిల్లీ ఆసుపత్రిలో మృతి చెందారు. ఆయన బీహార్ ఉపముఖ్యమంత్రిగా 2005-2013 వరకు, మళ్లీ 2017-2020 వరకు పనిచేశారు. ఆయన మృతిపట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ, తదితర సీనియర్ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. బీహార్ లో బిజెపి ఎదగడానికి సుశీల్ కుమార్ మోడీ చాలా కృషి చేశారు. ఆయన మరణంతో బీహార్ గొప్ప రాజకీయవేత్తను కోల్పోయిందని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తెలిపారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి అయితే దేశానికి, బీహార్ ఆయన మరణం తీరని లోటని పేర్కొన్నారు.

## ఊపేమి లేదు... ప్రధాని భాషలో విషం ఉంది: జైరామ్ రమేశ్



న్యూఢిల్లీ: కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ మంగళవారం ప్రధాని నరేంద్ర మోడీపై విమర్శలు గుప్పించారు. 'హిందు- ముస్లిం, మంగళసూత్రం' వంటి విచ్ఛినకర మాటలని ప్రధాని మాట్లాడుతున్నారన్నారు. ప్రధాని భాషలో ఊపేమి(లెహర్) లేదు... అంతా విషమే(జహర్) ఉందన్నారు. ప్రధాని మాట్లాడే బాష ప్రకారం ఆయన అయోమయంలో ఉన్నట్లు అర్థమవుతోంది. కొన్ని సందర్భాల్లో ఆయన హిందు-ముస్లిం గురించి మాట్లాడతారు, లేకపోతే మంగళసూత్రం గురించి మాట్లాడతారని ఆయన తెలిపారు. రాజ్యాంగాన్ని రక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో పోరాడుతోందని జై రామ్ రమేశ్ అన్నారు.

### పార్లమెంట్ ఎన్నికల తర్వాత ప్రాంతీయ పార్టీలదే హవా..

# కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

రాజన్న సిరిసిల్ల : పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఈ దేశంలో ప్రాంతీయ పార్టీలే హవా కొనసాగించబోతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇండియా, ఎన్డీఏ కూటమిలకు స్పష్టమైన మెజార్టీ వచ్చే పరిస్థితి లేదు అని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ఇండియా, ఎన్డీఏ కూటమిలో లేని పార్టీలు.. బీఆర్ఎస్, వైఎస్సార్‌సీపీ, బీజూ జనతాదళ్ లాంటి ప్రాంతీయ శక్తులే కేంద్రంలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయి. ఐదు నెలలు టైం పాస్‌గా నడిపింది కాంగ్రెస్ ప్రభుత్వం. ప్రజల సమస్యల పట్ల అవగాహన లేకుండా.. అన్ని చిల్లరమల్లర అంశాలు తీసుకుని మేడిగడ్డ, శ్వేతపత్రాలు, ఫోన్ ట్యాపింగ్ వంటి అంశాలపై ఫోకస్ చేసి ప్రజల దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం యత్నించిందని కేటీఆర్ మండిపడ్డారు.



**బీఆర్ఎస్ అత్యధిక స్థానాల్లో గెలవబోతుంది..**

పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ సైనికులు అద్భుతమైన పోరాట పటిమ ప్రదర్శించారు. ఈ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించబోతున్నాం. తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ అత్యధిక స్థానాల్లో గెలవబోతుంది. ఈనాడైనా ఏనాడైనా బీఆర్ఎస్ పార్టీనే తెలంగాణ ప్రయోజనాలకు శ్రీరామరక్ష అని ప్రజలకు అర్థమైంది. ఆ రెండు పార్టీలు సన్నాయి నొక్కులు నొక్కడానికి, విమర్శలు చేయడానికి, కేసీఆర్‌ను దూషించడానికి పరిమితం అయ్యాయి. తెలంగాణకు ఏం చేయకపోయినా అడ్డగోలు విమర్శలు చేశాయి. వీరి వల్ల ఏం కాదని ప్రజలకు అర్థమైపోయింది. ఈ ఎన్నికల్లో చేసిన కృషి స్థానిక సంస్థల ఎన్నికలకు పునాది కాబోతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీకి అయితే పరిస్థితి బాగుండదు. ఈ ఐదు నెలల్లోనే ఎక్కడ లేని వ్యతిరేకతను మూటగట్టుకుంది. ఐదు నెలల్లోనే అసాధారణ వ్యతిరేకత వచ్చింది. క్షేత్ర స్థాయిలో బాగాలేదు. అడ్డగోలు హామీలిచ్చి నెరవేర్చలేదనే కోపంతో ప్రజలు ఉన్నట్లు పలువురు నాయకులు చెబుతున్నారు. ఈ ఎన్నికల తర్వాతనైనా కాంగ్రెస్ బుద్ధి తెచ్చుకొని 420 హామీలు అమలు చేయకపోతే ప్రజాక్షేత్రంలో పరాభవం తప్పదు అని కేటీఆర్ హెచ్చరించారు.

# 370 అధికరణం రద్దు లాభించింది

న్యూఢిల్లీ : 370 అధికరణాన్ని రద్దు చేయాలన్న నరేంద్ర మోడీ ప్రభుత్వ నిర్ణయం సత్ఫలితాలు ఇస్తోందని, జమ్మూ కాశ్మీర్‌లో పోలింగ్ శాతం పెరిగిందని, ప్రజాస్వామ్యంపై జనానికి విశ్వాసం పెరిగిందనేందుకు సూచిక అని కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా మంగళవారం తెలిపారు. శ్రీనగర్ లోక్‌సభ నియోజకవర్గంలో దాదాపు 38 శాతం పోలింగ్ నమోదైన మరునాడు హెూమ్ శాఖ మంత్రి ఆ వ్యాఖ్యలు చేశారు. సార్వత్రిక ఎన్నికల నాలుగవ దశలో సోమవారం శ్రీనగర్‌లో పోలింగ్ జరిగింది. శ్రీనగర్‌లో 2019 లోక్‌సభ ఎన్నికల్లో 14.43 శాతం, 2014 ఎన్నికల్లో 25.86 శాతం, 2009 ఎన్నికల్లో 25.55 శాతం, 2004 ఎన్నికల్లో 18.57 శాతం పోలింగ్ నమోదైంది. '370 అధికరణం రద్దుకు మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పోలింగ్ శాతంలోనే ఫలితాలు చూపుతోంది. అది ప్రజాస్వామ్యంలో జనం విశ్వాసాన్ని పెంచింది. జమ్మూ కాశ్మీర్‌లో ప్రజాస్వామ్యం మరింత బలంగా వేళ్లూనుకున్నది' అని అమిత్ షా 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు. పోలింగ్ శాతం పెరుగుదల ద్వారా జమ్మూ కాశ్మీర్ ప్రజలు 370 అధికరణం నిబంధనల రద్దును వ్యతిరేకించిన, దాని పునరుద్ధరణను ఇప్పటికీ కోరుతున్న వారికి గట్టి సమాధానం ఇచ్చారని అమిత్ షా అన్నారు.




## కేజ్రీవాల్ ఇంట్లో ఎంపి స్వాతి మలివాల్ పై దాడి!



న్యూఢిల్లీ: ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నివాసంలో తనపై దాడి జరిగిందని ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ ఎంపీ స్వాతి మలివాల్ ఆరోపించారు. సిఎం కేజ్రీవాల్ వ్యక్తిగత సహాయకుడు బిభవ్ కుమార్, సిఎం అధికారిక నివాసంలోనే తనపై దాడికి పాల్పడినట్లు ఆమె సోమవారం ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అయితే, ఈ ఘటనపై ఇంకా అధికారికంగా ఫిర్యాదు నమోదు కాలేదని చెప్పారు. ఎంపి ఆరోపణలు ఢిల్లీలో సంచలనంగా మారాయి. ఈ ఘటనపై డీసీపీ(నార్త్) మనోజ్ మీనా మాట్లాడుతూ.. "ఉదయం 9.34 గంటలకు సివిల్ లైన్స్ పోలీసులకు పిసిఆర్ కాల్ వచ్చింది. సిఎం నివాసంలో తనపై దాడి జరిగినట్లు ఎంపి మలివాల్ పేర్కొంది. దీంతో సివిల్ లైన్స్ పోలీస్ స్టేషన్ నుంచి ఓ బృందం ముఖ్యమంత్రి నివాసానికి చేరుకుంది. అక్కడ ఎంపి మలివాల్ కనిపించలేదు. తర్వాత దాడిపై నేరుగా ఫిర్యాదు చేసేందుకు సివిల్ లైన్స్ పోలీస్ స్టేషన్‌కు ఎంపి మలివాల్ వచ్చారు. అయితే, ఫిర్యాదు నమోదు చేసేందుకు మెడికల్ టెస్టు చేయాల్సి ఉంటుందని వివరించాం. దీంతో ఫిర్యాదు చేయకుండానే మళ్లీ వస్తానని చెప్పి పోలీస్ స్టేషన్ ను ఎంపి వెళ్లిపోయారు" అని తెలిపారు. మరోవైపు, జాతీయ మహిళా కమిషన్ ఈ ఘటనపై స్పందించింది. ఢిల్లీ పోలీసులు ఎంపిపై జరిగిన దాడిపై దర్యాప్తు చేసి, నిందితుడిపై చర్యలు ఆదేశించింది.

## బీఆర్ఎస్ చచ్చిన పాము: రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్



బీఆర్ఎస్ చచ్చిన పాము... కారు గారేజ్ నుండి వచ్చే అవకాశం లేదని బీజేపీ రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ కి ప్రతిపక్ష హెూదా దక్కదన్నారు. రాష్ట్రాన్ని కాంగ్రెస్ పెను సంక్షోభం లోకి నెట్టబోతుందన్నారు. రేవంత్ రెడ్డి నేల విడిచి సాము చేసిన ఉచితాల్ని, గ్యారంటీ లను ప్రజలు నమ్మలేదు.. అలవి గానీ హామీలు ఇచ్చారన్నారు. అప్పు చేస్తే తప్ప జీతాలు ఇవ్వలేని పరిస్థితి అని ఆయన వ్యాఖ్యానించారు. అన్ని పార్టీల కన్నా ఎక్కువ సీట్లు బీజేపీ గెలుస్తుందని, మోదీని గెలిపించాలని పట్టుదలతో పార్టీలను కాదని మోదీ వైపు మొగ్గుచూపారని పోలింగ్ శాతం కూడా మాకు సానుకూలం అనే భావిస్తున్నామని, రెండు సార్లు అధికారం లో ఉన్న మోదీ పై వ్యతిరేకత కాకుండా సానుకూలత పెరిగిందన్నారు. దేశాన్ని అభివృద్ధి లో ముందుకు తీసుకువెళ్లే సత్తా ఆయనకు ఉందని ప్రజలు విశ్వసించారని, ఓట్లకోసం ఉచితాలు అయన ఇవ్వదని ప్రజలు భావించారన్నారు ఎంపీ లక్ష్మణ్.

## సంపాదకీయం


### చార్ సౌ... సాధ్యమేనా

లోక్‌సభ ఎన్నికల్లో మూడోసారి గెలిచి సత్తా చాటాలని భారతీయ జనతా పార్టీ ఆరాటపడుతోంది. 2024 ఎన్నికల్లో 400 సీట్లు గెలిచేందుకు బీజేపీ ఇప్పటికే రూట్‌మ్యాప్‌ను ప్రకటించింది. కొత్త పొత్తులు, విపక్ష నేతలను పార్టీలను చేర్చుకోవటంతో బాటు 2019లో ఓడిన స్థానాల మీద ప్రత్యేక దృష్టి పెట్టింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ బరిలో నిలిచే సీట్లు 450. మోదీ చెబుతున్నట్లు బీజేపీ 370 గెలవాలంటే పోటీచేసే మొత్తం సీట్లలో ఏకంగా 82 శాతం సీట్లు గెలవాల్సి ఉంది. ఇప్పటి వరకు బీజేపీ చరిత్రలో ఆ పార్టీ 2019లో 70 శాతం సీట్లలో గెలిచింది. ఆ ఎన్నికల్లో 436 సీట్లకు పోటీ చేసి 303 సీట్లను బీజేపీ గెలుచుకోగలిగింది. పై సమీకరణాల నేపథ్యంలో బీజేపీ, దాని మిత్ర పక్షాలు కనీసం గతంలో గెలుచుకున్న సీట్లలో 60 నుంచి 70 సీట్లు కోల్పోయే పరిస్థితి నెలకొన్న నేపథ్యంలోనే బీజేపీ రెండు మెట్లు దిగి ఏపీ, ఒడిసా వంటి రాష్ట్రాల్లో పొత్తుకు సిద్ధపడింది. 2019 ఎన్నికల్లో గెలుచుకున్న303కు అదనంగా మరో 97 స్థానాలు గెలిచి, 1984లో ఇందిరాగాంధీ మరణం తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన 49% ఓట్లు, 404 సీట్ల రికార్డును తిరగరాయాలని పనిచేస్తోంది. దీనికోసం 'అబ్ కీ బార్.. చార్ సౌ కీ పార్' అనే ఆకర్షణీయమైన నినాదాన్నీ ఆ పార్టీ ప్రచారం చేస్తోంది. ప్రపంచపు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశపు కీలక రాజకీయ పక్షంగా బీజేపీ ఆకాంక్ష మెచ్చుకోదగినదే అయినా క్షేత్రస్థాయి వాతావరణం మాత్రం అదంత సులభం కాదనే సందేశాలు పంపుతోంది. బీజేపీకి ఆయువుపట్టుగా ఉన్న రాష్ట్రాలో ఉత్తరప్రదేశ్ మొదటిది. ఇక్కడి 80 లోక్‌సభ సీట్లలో 2019లో ఆ పార్టీ 62 సీట్లు గెలిచింది. నాడు ఆ మిగిలిన స్థానాల్లో బీఎస్పీ 10, ఎస్పీ 5, ఇతరులు 3 స్థానాలు గెలుచుకున్నాయి. అయితే, 2022 యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 41.29 శాతం ఓట్లకే పరిమితమైంది. యూపీలో మోదీ, యోగి చరిష్మా, అయోధ్య అంశాలు బీజేపీకి కలిసొచ్చే మాట నిజమే అయినా, ఈసారి అక్కడ సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీపార్టీ పొత్తుకు సిద్ధమయ్యాయి. మొత్తం 80 సీట్లలో 62 స్థానాల్లో ఎస్పీ, 17 సీట్లలో కాంగ్రెస్, 1 స్థానంలో ఆప్ పార్టీలు పోటీ చేయనున్నాయి. ఇక్కడ మాయావతి ఒంటరిగా పోటీచేయటం వల్ల 2019లో బీజేపీ సాధించిన 62 సీట్లలో కనీసం 15 సీట్లలో కోత పడే ప్రమాదం ఉంది. ఇక బీహార్ విషయానికి వస్తే.. అక్కడున్న మొత్తం 40 సీట్లలో 2019లో బీజేపీ 17, దాని నాటి మిత్రపక్షం జేడీయూ 16, లోక్‌జనశక్తి పార్టీ 6 సీట్లు సాధించాయి. అయితే, ఆ తర్వాత నితీష్ కుమార్ లాలూయాదవ్ ఆర్జేడీతో చేతులు కలిపి అసెంబ్లీ ఎన్నికల్లో నెగ్గి సీఎంగా బాధ్యతలు చేపట్టి, తాజాగా తిరిగి ఎన్డీయేలో చేరారు. ఈ గోడదూకుడు వ్యవహారం నితీష్‌తో బాటు బీజేపీకి కూడా చెడ్డపేరు తీసుకొచ్చింది. దీనికి తోడు కాంగ్రెస్, ఆర్జేడీ, వామపక్షాలతో పొత్తు పెట్టుకోవటంతో అక్కడ ఈసారి ఎన్డీయే సీట్లు సగానికి కోతపడనున్నాయని సర్వేలు చెబుతున్నాయి. ఆ పక్కనే ఉన్న జార్ఖండ్‌లో 14 సీట్లు ఉండగా, 2019లో బీజేపీకి 11, దాని మిత్రపక్షమైన ఏజేఎస్‌యు ఒక స్థానంలో గెలిచింది. 2024లో కాంగ్రెస్ 7, జేఎంఎం 5, వామపక్షాలు 2 స్థానాల్లో ఇక్కడ బరిలో దిగనున్నాయి. హేమంత్ సోరెన్ రాజీనామా తర్వాతి పరిణామాలు ఇక్కడ కాంగ్రెస్– జేఎంఎం కూటమి వల్ల బీజేపీ ఆరు సీట్లకి మించి గెలవటం కష్టమనే అభిప్రాయం ఉంది. మహారాష్ట్రలోని 48 సీట్లలో 2019లో బీజేపీ 23, శివసేన 18 స్థానాలు గెలవగా, కాంగ్రెస్, ఎంఐఎం చెరొకస్థానం, ఎన్సీపీ 4 సీట్లు గెలిచింది. కానీ, అసెంబ్లీ ఎన్నికల తర్వాత శివసేన.. కాంగ్రెస్, ఎన్సీపీతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేయటం, అది శివసేన చీలికతో ప్రభుత్వం పడిపోవటం జరిగింది. ఈసారి శివసేన (ఉద్ధవ్) 19, కాంగ్రెస్16, శరద్పవార్ఎన్సీపీ 9 స్థానాల్లో పొత్తుమీద పోటీ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇక్కడ కూటమి అవకాశాలు గతంలో కంటే మెరుగుపడ్డాయని సమాచారం. ఇక్కడ బీజేపీ బలం గతంలో కంటే తగ్గే అవకాశం ఉండటం ఇండియా కూటమికి కలిసొచ్చే అంశం కావచ్చు. ఇటీవలి మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో బీజేపీ అధికారంలోకి వచ్చిన మాట నిజమే అయినా కాంగ్రెస్, బీజేపీల మధ్య ఓట్ల శాతం తక్కువే. ఈ మూడు రాష్ట్రాల్లోని 65 సీట్లలో 2019లో బీజేపీ 61 స్థానాల్లో గెలిచింది. 2024 ఎన్నికల్లో బీజేపీ ఈ మూడు రాష్ట్రాల్లో 40 సీట్లకు మించి సాధించే అవకాశం లేదని సర్వేలు చెబుతున్నాయి. ఇక.. గుజరాత్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లలోని 52 లోక్‌సభ సీట్లుండగా, 2019లో వీటిన్నింటిలోనూ బీజేపీయే గెలిచింది. కానీ, ప్రస్తుతం హిమాచల్‌లో కాంగ్రెస్ అధికారంలో ఉండటం, ఢిల్లీ, గుజరాత్‌లో కాంగ్రెస్–ఆప్‌తో పొత్తు, హర్యానాలో వీస్తున్న కాంగ్రెస్ సానుకూల పవనాల వల్ల ఈ 5 రాష్ట్రాల్లో బీజేపీ గతంలో కంటే 12 సీట్లు కోల్పోయే ప్రమాదం పొంచి ఉంది. ఇక దక్షిణాదిన గల తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, కర్నాటక, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణలలో మొత్తం 128 సీట్లుండగా, 2019లో బీజేపీ కర్ణాటకలో 25, తెలంగాణలో 4 సీట్లు గెలిచింది.

# ప్రముఖ హైకోర్టు న్యాయవాది రాపోల్ భాస్కర్‌కు మాతృవియోగం

**- గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యం కారణంగా మంచం మీద నుంచి లేవ లేకున్నప్పటికీ, తల్లిని తన ఇంట్లోనే కుటుంబ సభ్యులతో కలిసి మంచి చెడు చూసుకోవడం పై సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది**

**- నేటి తరుణంలో ఆదర్శంగా నిలుస్తున్న హైకోర్టు న్యాయవాది రాపోలు భాస్కర్....**




**గరుడ వార్త (హైదరాబాద్) :** హైకోర్టు న్యాయవాది రాపోలు భాస్కర్ మాతృమూర్తి అయిన రాపోలు లక్ష్మమ్మ (92 సంవత్సరాలు) బుధవారం ఉదయం పరమపదించారు. కాగా రాపోలు భాస్కర్ అమ్మగారైన రాపోలు లక్ష్మమ్మ కొన్ని సంవత్సరాల క్రితం కింద పడటంతో తుంటి ఎముక విరిగిందని, ఇందుకోసం రెండు సార్లు శస్త్ర చికిత్స చేసినప్పటికీ 90 ఏళ్ల వయసు ఉండటంతో కోలుకోలేకపోయారని, దీంతో రాపోలు రామలక్ష్మమ్మ గత కొన్ని సంవత్సరాలుగా మంచం పైనే ఉండాల్సిన పరిస్థితి వచ్చిందని తెలుస్తోంది. అయినప్పటికీ హైకోర్టు న్యాయవాది రాపోలు భాస్కర్ వారి అమ్మగారిని ఎటువంటి లోటు లేకుండా తన ఇంట్లోనే కుటుంబ సభ్యులు అంతా కలిసి చూసుకునేవారని తెలియడంతో అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులైన తల్లిదండ్రులను తమతోపాటు కలిసి ఉండనివ్వకుండా, ఓల్డ్ ఏజ్ హోమ్ లో చేర్పిస్తున్న తరుణంలో, అనారోగ్యం కారణంగా మంచానికే పరిమితమైన రాపోలు భాస్కర్ అమ్మగారిని తన కుటుంబంతో పాటు చూసుకోవడమే కాకుండా, తనకు అవసరమైన అన్ని ఏర్పాటు, అది కూడా 92 ఏళ్ల వయసులో చేయడంపై సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది.

## ఫామ్ 17 ఎ అండ్ ఎలక్షన్ కు సంబందించిన డాక్యుమెంట్స్ పరిశీలన






**జిల్లా బ్యూరో మేడ్చల్ మల్కాజ్గిరి (గరుడ వార్త) :** 7–పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ని మల్కాజిగిరి నియోజకవర్గనికి కి ఎన్నికలకు సంబందించిన ఫామ్ 17 ఎ అండ్ ఎలక్షన్ కు సంబందించిన డాక్యుమెంట్స్ ను పార్లమెంట్ నియోజకవర్గ జనరల్ పరిశీలకులు డాక్టర్ ప్రియాంక శుక్లా, జిల్లా రిటర్నింగ్ అధికారి గౌతమ్, అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డి,పోటీలో ఉన్న అభ్యర్థులు,ఏజెంట్ ల సమక్షంలో స్క్రూటినీ చేయడం జరిగిందని జిల్లా రిటర్నింగ్ అధికారి గౌతమ్ తెలిపారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ





**శామీర్ పేట, (గరుడ వార్త) :** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ జరిపారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. శామీర్ పేట గ్రామానికి చెందిన గడియారం కృష్ణ శర్మ– భాగ్యలక్ష్మి దంపతులు, గడియారం మురలీధర్ శర్మ– సౌమ్య దంపతులు, వారి కుటుంబ సభ్యులు, బండి శ్రీరాములు గౌడ్– మాలతి దంపతులు, వారి కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు. వివిధ గ్రామాల భక్తులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

## ఈవీఎంలను ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలు అనుగుణంగా స్ట్రాంగ్ రూంలో భద్రపరిచారు








**జిల్లా బ్యూరో మేడ్చల్ మల్కాజ్గిరి (గరుడ వార్త) :** 07– మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి సోమవారం జరిగిన పోలింగ్ కు సంబంధించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం ) యంత్రాలను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా హోలీ మేరీ కాలేజీ, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం, వెస్లీ కాలేజీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ లకు మల్కాజిగిరి నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ డాక్టర్ ప్రియాంక శుక్లా, జిల్లా రిటర్నింగ్ అధికారి గౌతమ్,అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డి,వివిధ రాజకీయ పార్టీల ఏజెంట్ ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ లకు సీల్ వేసి భద్రపరచడం జరిగిందని జిల్లా రిటర్నింగ్ అధికారి గౌతమ్ అన్నారు. మంగళవారం హోలీ మేరీ కాలేజీ,సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం, సికింద్రాబాద్ వెస్లీ కాలేజీలో ఈవిఎమ్ లను భద్రపరచడం జరిగింది.స్ట్రాంగ్ రూమ్ లకు సిఆర్పిఎఫ్ పోలీస్ సిబ్బంది 24 గంటలు నిరంతర పర్యవేక్షణ వుంటుందని అన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ లోని మేడ్చల్ ,మల్కాజిగిరి,ఉప్పల్, కుత్బుల్లాపూర్, కూకట్ పల్లి అసెంబ్లీ సెగ్మెంట్ల లకు సంబంధించిన ఈవిఎమ్ లను కట్టుదిట్టమైన భద్రత నడుమ ఈ వి యం యంత్రాలను హోలీ మేరీ కళాశాల లోని స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరచడం జరిగిందని,అలాగే ఎల్ బి నగర్ అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబందించిన ఈవి యం లు సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం లో, సికింద్రాబాద్ కంటోన్మెంట్ సెగ్మెంట్ కు సంబందించిన ఈవియంలు వెస్లీ కళాశాల లో భద్రపరచడం జరిగిందని, స్ట్రాంగ్ రూమ్ లకు సీల్ వేసి మూడు అంచల పటిష్ట భద్రత ను ఏర్పాటు చేయడం జరిగిందని పార్లమెంట్ నియోజకవర్గ జిల్లా రిటర్నింగ్ అధికారి గౌతమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ సెగ్మెంట్ ల ఏ ఆర్ ఓ లు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# జనం మూడ్ ఎలా ఉంది



**కాకినాడ:** గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి ఆంధ్రప్రదేశ్ ఎన్నికలకు ఒక ప్రత్యేకత ఉంది. గత ఎన్నికల్లో తమ నియోజవకర్గంలో పోటీచేసే అభ్యర్థిని చూసి ఓటు వేసే వారు. అంతేకాదు.. స్థానికంగా ఉన్న సమస్యలు.. సామాజికవర్గం ఇలా అన్ని కోణాల్లో ఆలోచించి ఓటు వేసేవారు. ఎప్పుడూ ఏపీలో ఆ రకమైన పోలింగ్ సరళి ఉంటుంది. కానీ ఈసారి మాత్రం దానికి భిన్నంగా కనపడుతుంది. జిల్లాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి ఏపీలో ఎన్నికలు ఇప్పుడు విభిన్నంగా జరిగాయనే చెప్పాలి. ఎవరిని అడిగినా ఎమ్మెల్యే అభ్యర్థి పేరు చెప్పడం లేదు. జగన్ లేదా చంద్రబాబు అంటున్నారు తప్పించి తాము ఓటు వేసిన అభ్యర్థి పేరు చెప్పలేని పరిస్థితి నెలకొంది. గతంలో ఎన్నడూ ఈ పరిస్థితి ఉండేది కాదు. లోకల్ నాయకుడిని చూసి ఓటేసేవారు. కానీ ఈరోజు దానికి భిన్నంగా పోలింగ్ జరిగిందనే చెప్పాలి. ఎవరిని అడిగినా పార్టీ గుర్తు పేరు చెబుతున్నారు తప్పించి ఎవరూ ఫలానా అభ్యర్థికి ఓటు వేశామని చెప్పలేకపోతున్నారు. అంటే ఈసారి రూరల్ గాని.. అర్బన్ గాని కేవలం గుర్తుల ఆధారంగానే ఓటర్లు తమ ఓటును నొక్కేసి వచ్చారనుకోవాలి. తమ నియోజకవర్గం అభివృద్ధి అనే దానిని పక్కన పెట్టి తమకు ఏ పార్టీ అధికారంలోకి వస్తే ప్రయోజనం అన్న కోణంలో ఆలోచించి మాత్రమే ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని చెప్పాలి. అంటే అటు జగన్ అన్నా కావాలి అనుకోవాలి. లేదంటే చంద్రబాబు రావాలి అనుకున్నారు తప్పించి మరో ఆలోచన ఈసారి ఓటర్లు చేయలేదన్నది గ్రౌండ్ లెవెల్ రిపోర్టు ప్రకారం అర్థమవుతుంది.

అయితే ఏపీలో కొత్తగా ఇద్దరినీ ప్రత్యేకంగా చూసేదేమీ లేదు. గతంలో చంద్రబాబు పాలనను ఐదేళ్ల పాటు చూశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి అయితే చంద్రబాబు పాలనను పథ్నాలుగేళ్ల పాటు చూశారు. దీంతో చంద్రబాబు పాలన జనాలకు కొత్తేమీ కాదు. అలాగే జగన్ పాలనను ఐదేళ్ల నుంచి చూశారు.

# జీవన్ రెడ్డి చెల్లించాల్సిందే




**నిజామాబాద్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ బస్ స్టాండ్ సమీపంలోని 7059 చదరపు గజాల భూమిని విష్ణుజిత్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీకి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) అద్దెకు ఇస్తూ ఒక ఒప్పందం చేసుకుంది. ప్రత్యామ్నాయ రెవెన్యూ పెంచుకునేందుకు గాను 33 సంవత్సరాలకు బిల్ట్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్(బీవోటీ) కింద జూన్ 1, 2013న ఆ భూమిని ఆర్టీసీ లీజ్‌కు ఇచ్చింది. ఆ స్థలంలో ఒక షాపింగ్ మాల్‌ను సదరు కంపెనీ డెవలప్ చేసింది. కాగా 2017లో విష్ణుజిత్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సతీమణి రజితా రెడ్డి స్వాధీనం చేసుకొని ఆ షాపింగ్ మాల్ కు జీవన్ రెడ్డి మాల్ అండ్ మల్టీపెక్స్ గా పేరుపెట్టారు. థర్డ్ పార్టీలకు అందులోని స్టాళ్లను జీవన్ రెడ్డి లీజ్‌కు ఇచ్చారు. ఒప్పందం ప్రకారం ఆ కంపెనీ సకాలంలో ఆర్టీసీ సంస్థకు అద్దె చెల్లించలేదు. 2015 అక్టోబర్ వరకు రూ.4.30 కోట్ల బకాయిను సంస్థకు పడింది. దీంతో అప్పుడే టెర్మినేషన్ ఆర్డర్‌ను సంస్థ జారీ చేసింది. దీంతో రెండు పర్యాయాలు రూ.69 లక్షలను చెల్లించిన జీవన్ రెడ్డి.......... మిగతా బకాయిలను చెల్లించాలని పలుసార్లు నోటీసులు పంపించినా స్పందించలేదని ఆర్టీసీ స్పష్టం చేసింది. గత ఏడాది అక్టోబర్ వరకు రూ. 8.65 కోట్ల బకాయిలు ఉన్నాయని, అప్పుడు మళ్లీ నోటీసులు జారీ చేయడంతో... గతేడాది అక్టోబర్ నెలలో రూ. 1.5 కోట్లను మాత్రమే చెల్లించారని ఆర్టీసీ వివరించింది. ఆ తర్వాత షోకాజ్ నోటీసులు పంపించడంతో గత ఏడాది డిసెంబర్ లో విడతల వారీగా మొత్తం రూ. 2.40 కోట్లను జీవన్ రెడ్డి చెల్లించారు. షోకాజ్ నోటీసును సవాల్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే హైకోర్టును ఆశ్రయించగా..... టీఎస్ఆర్టీసీకి బకాయిలు చెల్లించాలని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరిలో విడతల వారీగా రెండు కోట్లను చెల్లించారు. అయితే ఈ కేసుపై బకాయిలన్నీ నెల రోజుల్లో చెల్లించాలని, అది ప్రజల డబ్బని ఈ సంవత్సరం మార్చి 27న హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. బకాయిలు చెల్లించకుంటే నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని సంస్థ ఆదేశించింది. నెల రోజుల గడువు పూర్తైన మొత్తం బకాయిను ఆ కంపెనీ చెల్లించలేదని ఆర్టీసీ సంస్థ పేర్కొంది. ఇప్పటివరకు రూ. 2.51 కోట్ల అద్దె బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని ఆర్టీసీ అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో హైకోర్టు ఉత్తర్వుల 302 మేరకు ఈ నెల 9వ తేదీన నోటీసులు ఇవ్వడానికి ఆర్టీసీ అధికారులు షాపింగ్ మాల్ కు వెళ్లారు. ఆ మాల్ లో థర్డ్ పార్టీ స్టాళ్లు ఉండటంతో వారికి సమాచారం ఇచ్చేందుకు మైక్ లో అనౌన్స్ చేశారు. నిజామాబాద్ లో ప్రెస్ మీట్ నిర్వహించి టీఎస్ఆర్టీసీ, సంస్థ ఉన్నతాధికారులపై మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అసత్య ఆరోపణలు చేశారని, ఇష్టానుసారంగా నిరాధారమైన ఆరోపణలు చేయడాన్ని టీఎస్ఆర్టీసీ యాజమాన్యం తీవ్రంగా ఖండిస్తోందని సంస్థ తేల్చి చెప్పింది. ఆయన చేసిన వ్యాఖ్యలను ఆయన విజ్ఞతకే సంస్థ వదిలేస్తోందని తెలిపింది. అద్దె బకాయిల విషయంలో లీజ్ ఒప్పందం, హైకోర్టు ఆదేశాల ప్రకారమే సంస్థ నడుచుకుంటోందని, టీఎస్ఆర్టీసీ యాజమాన్యం మరొక్కసారి స్పష్టం చేసింది. బకాయిలు చెల్లించాలని గత 5 సంవత్సరాలుగా 20కి పైగా నోటీసులను సంస్థ జారీ చేసినా... తమకు ఎలాంటి నోటీసులు జారీ చేయలేదని ఆరోపించడంలో ఏమాత్రం నిజం లేదని ఆర్టీసీ అధికారులు అన్నారు. అలాగే జీఎస్టీ కేంద్రానికి చెల్లించడం లేదనడం పూర్తిగా అర్థరహితం అని సంస్థ భావించింది. నిబంధనల ప్రకారమే క్రమం తప్పకుండా జీఎస్టీని కేంద్రానికి సంస్థ చెల్లిస్తోందని, బకాయిల విషయంలో సంస్థ ఏమాత్రం రాజీపడటం లేదు. నిబంధనల మేరకే వాటిని వసూలు చేయడం జరుగుతోంది. ఒప్పందం ప్రకారం డబ్బులు చెల్లించకుండా ఉద్దేశపూర్వకంగా సంస్థపై, ఉన్నతాధికారులపై వ్యక్తిగతంగా ఆరోపణలు చేయడం సరికాదని సంస్థ పేర్కొంది.

# కేన్స్ ఫెస్ట్ లో భారత్ పర్వ్

న్యూఢిల్లీ: ఫ్రాన్స్లో ఈనెల 25 వరకు జరుగనున్న 77వ కాన్స్ చలన చిత్రోత్సవాల్లో భారతదేశం ప్రాతినిధ్యం ఉంటుందని భారత ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ తెలిపింది. దేశంలోని భిన్నమైన సంస్కృతులు, సంప్రదాయాలను సెలబ్రేట్ చేసేలా భారత్ పర్వ్' పేరిట భారత పర్యాటక శాఖ దేశంలో వేడుకలు నిర్వహిస్తుంది. ఈ వేడుకలను కాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్లోనూ నిర్వహించనున్నారు. భారత్ పర్వ్ పేరిట కాన్స్ చిత్రోత్సవాల్లో ఓ విభాగం ఏర్పాటు కావడం ఇదే తొలిసారి. ఈ చిత్రోత్సవాల్లో భారత్ పెవిలియన్ పేరిట ఓ స్టాల్ ఏర్పాటు చేస్తారు. నేషనల్ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్(ఎన్ఎఫ్డీసీ), ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఎఫ్ఐసీసీఐ) ఈ స్టాల్ను నిర్వహిస్తాయి. ఈ ఏడాది నవంబర్ 20 నుంచి 28 వరకు గోవాలో జరుగనున్న 55వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా(ఐఎఫ్ఎఫ్ఐ) విశేషాలు, ఈ వేడకల్లో జరుగనున్న వరల్డ్ ఆడియో ? విజువల్ అండ్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్ గురించిన వివరాలను కూడా భారత పర్వ్ సెలబ్రేషన్స్లో భాగంగా వెల్లడించనున్నట్లు భారత సమాచార మంత్రిత్వ శాఖ పేర్కొంది. భారత దేశ వ్యాప్తంగా ఉన్న ప్రముఖులు, సినీ రంగానికి చెందిన అన్ని విభాగాల ప్రముఖులు ఈ వేడుకల్లో పాల్గొనే అవకాశం ఉంది. దేశానికి చెందిన ప్రతిభ గల ఫిల్మ్ మేకర్స్ ఈ వేడుకలను ఓ వారధిగా చేసుకుని ప్రపంచ ఫిల్మ్ మేకర్స్కు భారత్ పర్వ్లో తమ ప్రాజెక్టులను, తమను మార్కెటింగ్ చేసుకునే వీలు ఉంటుంది. ఇందుకోసం భారత పెవిలియన్ స్టాల్లో భారతీయ సినీ సమాఖ్య ప్రతినిధులు ఉంటారు.

# కులీనుల కోటపైకి నరేంద్రుడి జైత్రయాత్ర.....!




పది సంవత్సరాల క్రితం, 16వ లోక్‌సభ ఎన్నికలలో నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా ఓటింగ్‌ను ప్రభావితం చేసేందుకు రచయిత సల్మాన్ రష్దీ, హార్వర్డ్ ప్రొఫెసర్ హోమీ భాభా, చిత్రకారుడు అనీష్ కపూర్ మొదలైన ప్రముఖులు ఒక బ్రిటిష్ దినపత్రికలో ఒక సంయుక్త లేఖను ప్రచురించారు. వారు నరేంద్ర మోదీ 'నైతిక వ్యక్తిత్వమూ, రాజకీయ నైతికత లేని వ్యక్తి' అని వారు ఆరోపించారు. 'ఆయన ప్రధానమంత్రి అయిన పక్షంలో, సమ్మిళిత సమాజ నిర్మాణ ఆదర్శాన్ని ఔదల దాల్చిన భారత్ భవిష్యత్తుకు ఎనలేని హాని వాటిల్లుతుంది' అని వారు ఆ లేఖలో వాదించారు. 'ది ఎకనామిస్ట్' వారి వాదనను సమర్థించింది. నరేంద్ర మోదీ పది సంవత్సరాల ప్రధానమంత్రిత్వంలో భారతీయ ఓటర్లు మూడోసారి కూడా ఆయనకు దేశ పాలనాధికారాలను అప్పగించే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయన్న సూచనలు సైతం, మోదీ నాయకత్వం పట్ల ఆ మేధావుల ఆందోళనను తగ్గించినట్లు కనిపించడం లేదు. రాహుల్‌గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్‌ను బీజేపీ మరోసారి చిత్తుగా ఓడించినట్లు జూన్ 4 ఫలితాలు స్పష్టం చేస్తే, విదేశాలలోని మోదీ విమర్శకులు, భారతదేశ ప్రతిపక్షంతో జట్టు కట్టి, మోదీ నేతృత్వంలోని బీజేపీ సాధించిన హ్యాట్రిక్ న్యాయబద్ధతను తప్పక ప్రశ్నిస్తారు. వారి విశాల లక్ష్యం భారతదేశ విజయగాథ గురించి వాణిజ్య ప్రపంచ దిగ్గజాలు, రాజకీయ నిర్ణయాల రూపకర్తల మనస్సులలో అనుమానాలను రేకెత్తించడమే. నిరంకుశ పాలకుడు అనే ముద్ర వేయడం ద్వారా మోదీని మరో మురికి వివాదంలోకి లాగడం కూడా వారి అసలు లక్ష్యం. పాశ్చాత్య భావజాలాల ప్రేరితులు, విశాల దృక్పథం గల వ్యక్తులు, ప్రగతిశీల, లౌకిక వాద భావ స్రవంతులతో ప్రభావితమైన విద్యాధికులతో కూడిన సుసంఘటిత బృందాలను కొందరు తరచు 'కాంగ్రెస్ వ్యవస్థ'గా అభివర్ణించడం కద్దు. అయితే ఈ వ్యవస్థ ప్రాభవం గతించిపోయింది. ఒకనాడు సర్వ శక్తిమంతులైన ఈ రాజకీయ, సామాజిక కులీనుల గురించి ఇటీవల జర్నలిస్ట్ తవ్లీన్‌సింగ్ పరిహాసపూర్వకంగా ఇలా రాశారు: 'నిజమేమిటంటే మనం ఏ భారతీయ భాషా మాట్లాడం. మన ఆంగ్ల భాషా ప్రావీణ్యానికి ఎంతగానో గర్విస్తాం. మనం నెహ్రూ %–% గాంధీ వంశానికి, దాని వారసులకు విధేయులం. ఎందుకంటే వారు పూర్తిగా మన లాంటివారే. పార్లమెంటు ఒక ప్రైవేట్ సభ్యుల క్లబ్‌గా మారిపోయింది. దీని గురించి మనమేమీ కలత చెందం. ఎందుకంటే అది మన క్లబ్'. అవును, అది వారి క్లబ్. ఇతరులు ఆ క్లబ్‌లోకి రావడాన్ని వారు సహించరు. సహించక పోగా ద్వేషిస్తారు. నరేంద్ర మోదీ తమ ప్రధానమంత్రి అభ్యర్థి అని బీజేపీ ప్రకటించినప్పుడు మాజీ దౌత్యవేత్త, కాంగ్రెస్ ప్రముఖుడు మణి శంకర్ అయ్యర్ ఆయన్ని ఎలా ఎగతాళి చేశాడో గుర్తున్నదా? గుజరాత్‌కు వెళ్లి చాయ్ అమ్ముకోమని మోదీకి అయ్యర్ సూచించాడు. మోదీ సామాన్య మూలాలను అయ్యర్ అలా అపహసించాడు. కాంగ్రెస్ కులీనుల అభిజాత్యమది. బీజేపీ ప్రభుత్వాలు గతంలో ఈ కులీన శ్రేణులను తమలో కలుపుకునేందుకు, వారి సుహృద్భావాన్ని పొందేందుకు ప్రయత్నించాయి. అయితే పెద్దగా సఫలం కాలేదు. మోదీ పూర్తిగా ఆ కులీన శ్రేణులకు చెందని, ప్రాంతీయ మూలాలు ఉన్న, భారతీయ భాషలు, స్థానిక సంస్కృతులతో మమేకమైన వారిపై పూర్తిగా ఆధారపడ్డారు. తన రాజకీయోన్నతికి వారినే ప్రధాన ఆలంబన చేసుకున్నారు. బీజేపీ ప్రోత్సహించిన ఈ జన శ్రేణులు తమ హిందూ అస్తిత్వానికి పరిపూర్ణంగా గర్వించే వ్యక్తులు తమ మత విశ్వాసాలు, తమ సాంస్కృతిక సంప్రదాయాలు కలగలసి పోవడంపై ఎలాంటి సంకోచాలు లేనివారు. హిందువులమని చెప్పుకోవడానికి కించిత్ కూడా భయపడనివారు. సుదీర్ఘకాలంగా తాము రాజకీయంగా అస్వతంత్రులమయినందుకు కలవరపడుతున్నవారు. తొలుత విదేశీయులు, ఆ తరువాత ఆంగ్ల మానసపుత్రులైన కాంగ్రెస్ పాలనలో మగ్గిపోయినందుకు చింతిస్తూ ఆ బానిసత్వాన్ని పూర్తిగా వదిలించుకుని స్వతంత్ర వ్యక్తిత్వం, అస్తిత్వంతో వర్ధిల్లేందుకు చాలా కాలంగా వారు ఆరాటపడుతున్నారు. ఎట్టకేలకు వారి ఆరాటం నెరవేరింది. తమ హిందూ అస్తిత్వాన్ని వారు ఇప్పుడు సగర్వంగా ప్రకటించుకుంటున్నారు. దేశాన్ని అధికారికంగా 'ఇండియా' అని పిలిచే ఆనవాయితీకి స్వస్తి చెప్పి, మరింత ప్రామాణికమైన 'భారత్' అనే పేరును సకల సందర్భాలలోను వాడాలని ప్రభుత్వం నిర్ణయించడమే దేశ చరిత్రలో కాంగ్రెస్ కులీనేతర జనశ్రేణుల యుగం ఆరంభమయిందనడానికి ఒక తిరుగులేని నిదర్శనం. మోదీ నాయకత్వంలో భారత్ తన పాత (బానిసత్వ) చరిత్రకు చెల్లుచీటీ రాసి ఒక కొత్త చరిత్ర సృష్టికి పూనుకున్నది. తన కొత్త సంకల్పాన్ని అవిఘ్నంగా నెరవేర్చుకుంటున్నది. ఇండియా ఇప్పుడు భారత్, సర్వ శక్తిమంతమైన దేశం. మోదీ ప్రత్యర్థులలో కొంతమంది ఆయన్ని ఒక సంధికాల నేతగా మాత్రమే పరిగణించారు. కాంగ్రెస్ ప్రభుత్వాల స్వయంకృతాపరాధాల నుంచి లబ్ధి పొందిన వ్యక్తి అని భావించారు. అయితే వారు పూర్తిగా పొరపడ్డారు. 2014లో గుజరాత్ నుంచి జాతీయ రాజకీయాలకి ప్రవేశించి మధ్యాహ్న మార్తాండుడులా వెలుగొందుతున్న నరేంద్ర మోదీని ప్రజలు రెండు విధాలుగా చూశారు. దృఢ సంకల్పుడు, హిందువుల ప్రయోజనాలను పరిరక్షించడానికే ప్రథమ ప్రాధాన్యమిచ్చేనాయకుడుగాను తన సొంత రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ నవీకరణ కార్యక్రమాన్ని పటిష్ఠంగా అమలుపరిచిన సమర్థ పరిపాలకుడుగా ఆయన్ని చూశారు. అప్పటికి ఆయన అఖిల భారత ప్రఖ్యాతి పొందిన నేత కాదు. ఆయనకు తొలుత మద్దతునిచ్చినవారు నిబద్ధులైన హిందూ జాతీయ వాదులు, వాణిజ్య వర్గాలు, ఉత్తర భారతావని, పశ్చిమ భారత రాష్ట్రాలలోని మధ్యతరగతి ప్రజలు. 2019 నాటికి మోదీ అద్వితీయుడైన జాతీయ నాయకుడుగా ప్రభవించారు తీవ్ర జాతీయవాదిగా పేరు పొందారు. ఆయన అమలుపరిచిన పేదల సంక్షేమ పథకాలు, పాలనా వ్యవస్థలో అవినీతిని రూపు మాపేందుకు చేపట్టిన చర్యలు రాజీపడని జాతీయవాది అనే ప్రతిష్ఠను మరింతగా ఇనుమడింపచేశాయి. 2019–24 సంవత్సరాల మధ్య మోదీ సంపూర్ణ జన ప్రియ నేత స్థాయి నుంచి దేశ ప్రజలు పరిపూర్ణంగా ఆరాధించే నాయకుడుగా పరిణమించారు. ఇందుకు రెండు అంశాలు విశేషంగా తోడ్పడ్డాయి. అవి ఆయన రాజకీయ దక్షతకు అద్దం పట్టాయి. వాటిలో మొదటిది జమ్మూ–కశ్మీర్‌ను పూర్తిగా భారత్‌లో అంతర్భాగం చేస్తా మని బీజేపీ దశాబ్దాలుగా చేస్తోన్న వాగ్దానాన్ని అమలుపరచడం. రెండోది అయోధ్యలో 16వ శతాబ్ది మసీదును కూల్చివేసిన స్థలంలో హిందూ ఆలయ నిర్మాణం. అయోధ్య శుభ పరిణామంతో మోదీ కీర్తి ప్రతిష్ఠలు పెరిగిపోయాయి. కేవలం ఒక రాజకీయ నాయకుడుగా కంటే అంతకుమించి మరెంతో సమున్నతమైన గౌరవ భావంతో దేశ ప్రజలు ఆయన్ని చూడసాగారు. జాతి ప్రశస్తికి ఒక ప్రతీకగా మోదీ వెలుగొందసాగారు. మోదీ ప్రభవించకముందు భారతీయులు వైయక్తికంగా విజయ శిఖరాలను అధిరోహించినప్పటికీ భారత్ అనేక విధాల వెనుకబడిన దేశంగా ఉండిపోయింది. భారతీయులు భారత్ ఉన్నతికి, భారత్ తన ప్రజల సమున్నతికి పరస్పరం దోహదం చేసుకునే సానుకూల పరిస్థితులను మోదీ సృష్టించారు. 2047లో స్వాతంత్ర్య శతాబ్ది ఉత్సవాల శుభతరుణం నాటికి భారత్‌ను ప్రపంచ అగ్రగామి ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధిపరచాలనే దృఢసంకల్పం యావత్ భారతీయులలోను నెలకొల్పడంతో మోదీ పూర్తిగా సఫలమయ్యారు. ఈ అచంచల ఆశాభావంతోనే వర్తమాన భారత్ ప్రస్థానం సాగుతోంది. దేశీయంగా సకల రంగాలలో సాధిస్తున్న అభివృద్ధి అంతర్జాతీయ సమాజంలో భారత్‌కు ఒక సమున్నత స్థానాన్ని సమకూర్చింది. న్యూఢిల్లీలో ప్రతిష్ఠాత్మక జి%–%20 శిఖరాగ్ర సదస్సు సంపూర్ణంగా విజయవంతం కావడమే అందుకు నిదర్శనం. రాబోయే దశాబ్దాలు ఆసియావే అని, తద్వారా భవిష్యత్తు భారత్‌దే అన్న సందేశాన్ని ఆ శిఖరాగ్ర సదస్సు ద్వారా యావత్ప్రపంచానికి మోదీ పంపించారు. నెహ్రూ హయాంలో భారత్ ఆర్థికంగా చాలా బలహీనంగా ఉండేది. అయితే అంతర్జాతీయ వ్యవహారాలలో భారత్ ఒక ఉత్కృష్ట పాత్రను నిర్వర్తించడం వల్ల ఆ ఆర్థిక దుర్బలత్వం కనిపించకుండా పోయింది. అలీన విధానం నెహ్రూ రాజనీతి మంత్రం. అయితే జాతీయ ప్రయోజనాల పరిరక్షకుడుగా, విదేశాలలోని భారతీయ పౌరుల సంరక్షకుడుగా వ్యవహరించడం ద్వారా మోదీ తన దేశానికి, తనకు ఎనలేని పేరు ప్రతిష్ఠలు సమకూర్చారు. వివిధ దేశాలలో ఆపత్కర సంఘటనలు సంభవించినప్పుడు అక్కడి భారతీయులను సురక్షితంగా స్వదేశానికి తీసుకురావడంలో మోదీ చూపిన శ్రద్ధాసక్తులు ఆయనకు ప్రజాదరాన్ని అపారంగా పెంచాయి. భారతీయ పాస్‌పోర్ట్‌కు మున్నెన్నడూ లేని ప్రతిష్ఠను మోదీ సమకూర్చారనడంలో అతిశయోక్తి ఏ మాత్రం లేదు. స్వాతంత్ర్యోద్యమ కాలంలో గాంధీని దేశ ప్రజలు మహాత్ముడుగా గౌరవించారు. ఆధునికతావాదులు గుర్తించకపోయినప్పటికీ గాంధీలో వలే మోదీలో కూడా రుషిత్వం ఉన్నది. మహిళలకు సాధికారత కల్పించడం, గిరిజనులకు దేశ రాజకీయాలు, పాలనా రంగంలో సమున్నత స్థానం కల్పించడం, అవినీతి రహిత భారత్ కోసం రాజీలేని పోరాటం చేయడం ద్వారా మోదీ తనకు సొంత అభిమానుల సంఘాన్ని సృష్టించుకున్నారు.

# ప్రాధాన్యతలు మారకుంటే అధోగతే

ఇది పద్దెనిమిదో లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల సమయం. 'మేం అధికారంలోకి రాగానే ప్రజలకు ఇదిగో! ఇది చేస్తాం, ఇవిగో! ఇవే మా ప్రాధాన్యతలు, ప్రాథమ్యాలు' అంటూ రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలను ఏకరువు పెట్టడం మనం చూస్తున్నాం. మంచిదే, ఏం చేస్తారో చెప్పడం రాజకీయ పార్టీల ధర్మం. అధికార పీఠం ఎక్కగానే చెప్పింది చెప్పినట్టే చేసి చూపడం పార్టీల నైతికత. ఏం చేస్తారో తెలుసుకోవడం పౌరుల కనీస హక్కు. చెప్పిందే చేసినపుడు మెచ్చుకోవడం, తిరిగి ఎన్నుకోవడం ప్రజలకు ఉండాల్సిన కృతజ్ఞత. చెప్పిందే ధర్మంగా చేసే ప్రభుత్వాలున్నప్పుడు, చేసిన మంచిని ఆస్వాదించే ప్రజలున్నప్పుడు ప్రజాస్వామ్యంలో అంతకంటే సుగుణం ఏముంటది? కానీ, అవసరానికి అడుగడుగు దండాలు, అక్కర తీరగానే తీరొక్క గండాలు చందంగా సాగిన క్షుద్ర రాజకీయ క్రీడలెన్నిటినో దేశం చవిచూసింది. అందుకే ప్రజలు తమకున్న కొద్దిపాటి ప్రజాస్వామిక చైతన్యస్థాయి మేరకు ఏర్పడబోయే ప్రభుత్వాలు పరిపాలనలో ఏయే అంశాలకు ప్రాధాన్యతనిస్తున్నాయో గమనిస్తారు. ఒకవేళ ప్రజలు తమకున్న ఆ కొద్దిపాటి చైతన్యస్థాయిని ప్రదర్శించలేనపుడు ప్రజలను వెన్నంటి ఉండాల్సిన బాధ్యత సమాజంలోని మేధో బృందా లు, మేధో సమూహాలది. ఫలానా పథకాలు, కార్యక్రమాలు మీకు చాలా ముఖ్యం అంటూ ప్రజలకు విశదపరుస్తూ, ప్రభుత్వాలకూ సూచనలు, సలహాలు ఇచ్చే మేధో బృందాన్నే అభివృద్ధి చెందిన దేశాల్లో 'థింక్ ట్యాంక్' అంటారు. ఈ థింక్ ట్యాంక్ ఇచ్చే సూచనలు, సలహాలనే యూరోపు, అమెరికాల్లో ప్రధానులు, అధ్యక్షులు సైతం వింటూ నిర్ణయాలు తీసుకుంటుంటారు. నిజానికి క్షేత్రస్థాయి అనుభవమున్న కొద్దిమంది నాయకులను మినహాయిస్తే ప్రజల అవసరాలు ఏమిటి? ఎట్లా వాటిని సాధించాలనే దానిపైన రాజకీయ పార్టీల కంటే మేధావులకే బాగా తెలుస్తుంది. ఉదాహరణకుఅనే పెద్దాయన్నే తీసుకుందాం. ఈయన హార్వర్డ్ విశ్వవిద్యాలయ ఆచార్యుడు, అభివృద్ధి ఆర్థిక శాస్త్రవేత్త. ప్రపంచ బ్యాంకు చీఫ్ ఎకనమిస్ట్‌గా పని చేశాడు. ఈయన తన సహచరులు కలసి అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో సాధారణ ఆర్థిక నమూనాలను, నిర్మాణాత్మక మార్పులను గుర్తించడానికి పలు విధాల ప్రయత్నించారు. ముఖ్యంగా పేదరికం, అసమానతల నిర్మూలనకు 1970ల లో హెన్స్ సింగర్ చెప్పిన 'అభివృద్ధి నుండి వచ్చే ఆదాయాన్ని పేదల ఆస్తులుగా (విద్య) పెంచడం ద్వారా పేదరికాన్ని త్వరిత గతిన తగ్గించ వచ్చుననే ప్రతిపాదనను అధ్యయనం చేసి 'వృద్ధి పునః పంపిణీ' గ్రంథంతో సమాజ మార్పులో అర్థశాస్త్రానికున్న గుణాత్మక భాగస్వామ్యాన్ని వివరించారు. మన ఆర్థికవేత్త మాంటేక్ సింగ్ అహ్లూవాలియా ప్రొఫెసర్ చెనరీ అనుయాయుడే.

ప్రజల అవసరాల విషయంలో పార్టీలది, మేధావులది ప్రజాకోణం అయినపుడు ఇబ్బందిలేదు. కాకపోతే పార్టీలది రాజకీయ కోణం, ఎన్నికల కోణం కావడమే బాధాకరం. ఇందులో సాంప్రదాయ పార్టీలది, ప్రగతిశీల పార్టీలది వేర్వేరు దృక్కోణం. సెక్యులర్, నాన్ సెక్యులర్ పార్టీలది విరుద్ధ మార్గం. ఇక్కడే మేధో బృందాల (%ఌష్ట్రఙఅని ఖఅనం%) అవసరం దేశానికి ఎంతో ఉంది. సమాజంలో ఏ పొరలో ఏ సమస్య ఎంత కాలంగా ఏ మేరకు తిష్ట వేసి ఉందో, రూపుమాపేందుకు ఏ సమస్యకు ఏ పథకం, ప్రణాళికలు అవసరమో, నినాదప్రాయంగా కాకుండా 'సమ్మిళిత అభివృద్ధి'కి ఏ పనులను ప్రాధాన్యతా క్రమంలో ఎట్లా చేయాల్నో మేధావులు, పరిశోధకులు ఎప్పటికప్పుడు చెపుతుంటారు. ప్రజల్లో పేరు ప్రఖ్యాతులుంటాయి, పార్టీల్లో బలం పలుకుబడి ఉండవు. అందుకే మన పార్లమెంటరీ వ్యవస్థలో ఎగువ సభలను ఏర్పరచారు. మొదట్లో మేధావులను ఆయా పార్టీలు నామినేట్ చేసేవి. మేధో చర్చలు ఎగువ సభల్లో జరిగేవి. పెద్దల సభకు పిన్నలు, అచ్చు రాజకీయ నాయకులే ప్రవేశిస్తుండటంతో ఇప్పుడా మేధో చర్చలు కరువైనాయి. ఇక ప్రాథమ్యాలు, ప్రాధాన్యతల విషయానికొస్తే, ప్రాథమ్యాలు, ప్రాధాన్యతలను నిర్ణయించుకోవడం ద్వారా ప్రభుత్వాలు పరధ్యానంలోకి వెళ్లవు.

అనవసరమైన పనులలో చిక్కుకోకుండా నివారిస్తాయి, తద్వారా లక్ష్యాలను మరింత సమర్థవంతంగా, ప్రభావవంతంగా సాధించడానికి వీలు కలుగుతుంది. ప్రాధాన్యతలను నిర్దేశించుకోవడం అనేది అడ్డంకులను అధిగమించడానికి, సవాళ్లను ఎదుర్కొనేందుకు స్థిరంగా ఉండటానికి కూడా సహాయపడుతుందంటారు సామాజికవేత్తలు. ఆలోచనలనూ, తాత్వికతలనూ అందించే మేధావులు థింక్ ట్యాంక్, ఫ్యాక్ట్ ట్యాంక్ అయితే, అనుకున్నవీ ప్రజలకు అవసరమైనవి అమలు పరచే 'యాక్ట్ ట్యాంక్' దేశాభివృద్ధికి ఎప్పుడూ అవసరం, ఇప్పుడు మరీ అవసరం. ప్రజాస్వామ్యంలో రాజకీయ పక్షాలు వేటికవి విలక్షణంగా మేనిఫెస్టోలతో ప్రజలను ఆకర్షించే ప్రయత్నం చేస్తుంటా యి. అధికారం కట్టబెట్టినపుడు ఎవరేం చేశారన్నది ప్రజల అనుభవంలో ఉంది.

ఇప్పుడు దేశం ముందున్న సమస్యలేమిటి? వేటికి ప్రాధాన్యత ఇస్తారు? అంతర్జాతీయంగా ఏ విధానాలను అవలంబించడం ద్వారా దేశ ప్రతిష్ఠ ఇనుమడిస్తుందో కూడా పౌరులు ఆలోచిస్తారు, ఆలోచించాలి. ఆ మేరకే ఓటర్లుగా తమ వివేకాన్ని ప్రదర్శిస్తారు, ప్రదర్శించాలి. ఇదిట్లా ఉంటే సమాజాభివృద్ధి శ్రేయస్సు లక్ష్యంగా వివిధ కోణాల్లో పని చేసే వివిధ ఎన్‌పిఒలను, స్వచ్ఛంద సంస్థలను కూడా థింక్ ట్యాంక్‌లుగానే మనం పరిగణించాల్సి వుంది. ఇప్పుడు ముంబై కేంద్రంగా నడుస్తున్న చెప్పుకోదగిన స్వచ్ఛంద సంస్థల్లో ఒకటి. దేశ ఆర్థిక వ్యవహారాలపై లోతైన సమీక్షలను, సమగ్ర విశ్లేషణలను 'ప్రైస్' అందిస్తుంది. ప్రధానంగా దేశానికి సంబంధించిన వస్తువులు సదుపాయాల సముపార్జన, ఖర్చు, పొదుపు, జీవనం సమాలోచన, అనుబంధాలు అనుసరణలును తాజా నివేదికల ద్వారా బహిర్గత పరుస్తుంది. మరి, ఇప్పుడు లోక్‌సభ ఫలితాల అనంతరం ఏ పక్షానికి మెజార్టీ వచ్చి అధికారం చేపట్టినా, వాళ్ల ముందు ఎంత పెద్ద పనుల చిట్టా ఉన్నా దేనిదేనికి ప్రాధాన్యత ఇవ్వాలో కూడా తన వంతు బాధ్యతగా 'ప్రైస్' ముందస్తుగానే సూచించింది. అయితే ఏ అంశాలనైనా ప్రాధాన్యతల క్రమంలో గుర్తించేటప్పుడులను పరిగణనలోకి తీసుకోవాలంటాడు జెరెమీ గాడ్విన్.

అనుకున్న అంశాలకు నిజంగానే ప్రాధాన్యత లభించి అమలు జరిగే దశను ముందస్తుగానే పరికల్పనలో – ప్రతిబింబంగా, పునః ప్రతిబింబంగా ఊహించి సమీక్షించుకొని, దానికి స్థాయినిచ్చుకొని, శుద్ధపరచుకొని, పునః సమీక్షించుకొని, పునః పరిశీలన చేసుకొని, మరింత మెరుగు పరచుకొని ఫలితాలను నిర్ధారించుకున్న మీదటనే విషయాలకు ప్రాథమ్య క్రమం ఇవ్వాలని 8 చెబుతున్నాయి. ప్రపంచపటం మీద మనది యువక దేశమని జబ్బలు చరచుకుంటున్నా ఇది నినాదానికి, ఒక స్థాయి ప్రేరణకే పనికొచ్చేది మాత్రమే. దేశంలో 42 కోట్ల మంది యువత ఉండగా, గ్రామాల్లో 26 కోట్ల 80 లక్షలమంది, పట్టణాల్లో 15 కోట్ల 20 లక్షల మంది యువత నివసిస్తున్నారు. యువత ప్రతిభా నైపుణ్యాలే ప్రస్తుతానికైనా భవిషత్తులోనైనా దేశానికి మంచి వనరు. పార్టీలేవైనా ఒక దాన్ని మించి ఒకటి జనాకర్షక పథకాలకే మొగ్గు చూపుతున్న నేపథ్యంలో యువత శక్తియుక్తులను వెలికితేసే ప్రభుత్వా లు కొన్ని మాత్రమే, వాటి ప్రయత్నాలు కొంత మేరకే. సర్వీసు అంతా ఆదివాసీ, గ్రామీణ ప్రాంతాల్లో పని చేసిన అధ్యాపకుడిగా యధార్థమే చెప్పాల్సి వస్తే గ్రామీణ యువతకు అందుతున్న విద్య, ఉపాధి, నైపుణ్య శిక్షణ, ప్రోత్సాహం సరిపోయేటంతటివి ఎంతమాత్రం కావని చెప్పగలను. అట్లాగని పట్టణ యువత అంతా పెద్ద పెద్ద చదువుల్లో తలమునకలైనారని కాదు, అర్బన్ లేబర్‌గా మాత్రమే నగర యువత బతుకీడుస్తున్నారు. దేశ ప్రగతి నిజమైన వేగం పుంజుకోవాలంటే రానున్న కేంద్ర ప్రభుత్వానికి, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు 'ప్రైస్' తనవంతుగా తగు ప్రాథమ్యాలను సూచించింది. 'నైపుణ్యంతో కూడిన వర్క్ ఫోర్స్ రూపొందడం కోసం అందరికీ నాణ్యమైన విద్యను అందించడం, వస్తువులు సేవలు అందరికీ అందుబాటులో ఉండేట్టు ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం, వైద్యసేవలను మెరుగుపరచడం, మౌలిక సదుపాయాల కల్పనకు ఆర్థిక తోడ్పాటును అనుసంధానించడం, జనాభాకు తగ్గట్టుగా ఉద్యోగాల కల్పనకు పూనుకోవడం, అభివృద్ధి పంపిణీని పెంచి అసమానతలను తగ్గించడం' అనే ఈ ఆరు ప్రాథమ్యాలతో పాటు సామాజిక భద్రతనూ 'ప్రైస్' ఘోషించింది. ఈ ఆరు ప్రాథమ్యాల్లో మొదటి అంశంగా 'నాణ్యమైన విద్య' ఉండటం చూస్తే దేశ భవిష్యత్తుకు విద్య ఎంతటి కీలకరంగమో తెలుస్తుంది.

# ఆశల పల్లకీలో ముగ్గురు నేతలు



**హైదరాబాద్:** ఈ సారి సార్వత్రిక ఎన్నికలకు ఎన్నడూ లేనంతగా ప్రాధాన్యత లభించింది. మూడు ప్రధాన పార్టీల నేతలు హోరాహోరీగా తెలంగాణలో ప్రచారం సాగించారు. రెండు జాతీయ పార్టీలు బీజేపీ, కాంగ్రెస్ అగ్ర నేతలంతా దాదాపు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 16 రోజులపాటు బస్సు యాత్ర నిర్వహించారు. కాగా ఎలాంటి బహిరంగ సభలు నిర్వహించలేదు. పార్లమెంట్ లో అధిక సీట్లు రాబట్టుకోవడం ద్వారా తమ సత్తా చాటాలని మూడు పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి ఈ ఎన్నికలను. కాగా ఒక్కో పార్టీ ఒక్కో నినాదంతో ఓటర్లను అభ్యర్థించడం విశేషం. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడానికి, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకోవడానికి జరిగే ఎన్నికలు ఇవి అంటూ రేవంత్ రెడ్డి ప్రచారం చేశారు. అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో తమ ప్రత్యర్థులైన బీజేపీ, బీఆర్ఎస్ విధానాలను ఎండగడుతూ జాతీయ స్థాయిలోనూ ఒక్కసారిగా పేరు తెచ్చుకున్నారు. ముఖ్యంగా రిజర్వేషన్ల విషయంలో మోదీ అండ్ కో ను ఇరుకున పెట్టడంలో రేవంత్ రెడ్డి సక్సెస్ అయ్యారు. రేవంత్ రెడ్డి దెబ్బతో బీజేపీ నేతలు నాలుకలు మడతపెట్టాల్సిన అగత్యం ఏర్పడిందని విమర్శకులు అంటున్నారు. . రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చొరవతోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రిజర్వేషన్లు దక్కి నేడు అనేక స్థాయిల్లోకి ఎదిగారు. కానీ రాజ్యాంగాన్ని మార్చేసి, రిజర్వేషన్లు లేని దేశంగా మార్చేయాలని బీజేపీ ప్రయత్నం చేస్తున్నది. ఆర్ఎస్ఎస్ రహస్య ఎజెండాను అమలు చేయాలని భావిస్తున్నది. ప్రపంచ దేశాలతో పోటీపడాల్సిన భారత్ ఇప్పుడు బీజేపీ కుట్రలకు బలి అవుతున్నది. అందుకే ప్రజలు వారి హక్కుల కోసం, దేశంలో ప్రజాస్వామ్యం కోసం 'ఇండియా' కూటమిని గెలిపించండి. తద్వారా కులగణనను దేశవ్యాప్తంగా చేపట్టి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను పెంచడానికి వీలు కలుగుతుంది" అని సీఎం రేవంత్‌రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఇవన్నీ సరిగ్గా ఓటర్లకు చేరితే తప్పకుండా కాంగ్రెస్ పార్టీకి మరోసారి రాష్ట్రంలో అత్యధిక స్థానాలు గెలిచే అవకాశం ఉంటుందని రాజకీయ పండితులు చెబుతున్నారుబీజేపీ తరపున కిషన్ రెడ్డి ఆ పార్టీ రాష్ట్ర చీఫ్ గా అన్నీ తానై చూసుకున్నారు. తెలంగాణ అభివృద్ధికి తమ పార్టీ కట్టుబడి ఉందని అంటున్నారు. తెలంగాణకు బీజేపీ ఏమిచ్చింది? ఎన్ని పథకాలు ఇక్కడ అమలవుతున్నాయి? మళ్లీ మోదీ ప్రభుత్వం వస్తే తెలంగాణకు తాము ఏం చేస్తామో చెబుతూ ప్రచారాన్ని హోరెత్తించారు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణకు రావలసిన పెండింగ్ ప్రాజెక్టులన్నీ బీజేపీ ప్రభుత్వం మళ్లీ కేంద్రంలో వస్తే దక్కుతాయని..మోదీ పాలనతోనే దేశానికి రక్షణ అంటూ మూడో సారి మరో అవకాశం ఇవ్వాలని ఓటర్లను వేడుకుంటున్నారు. సహకార సమాఖ్య స్ఫూర్తితో అన్ని రాష్ట్రాల పురోగతి బీజేపీతోనే సాధ్యం. మా పార్టీ దేశ అభివృద్ధి, రక్షణ, దేశ భవిష్యత్తుతో పాటు ప్రజల ఎదుగుదల కోసం అంకితభావంతో పనిచేస్తుంది. అవినీతి రహిత పాలనతో ఉగ్రవాదం లేని భారత్‌గా తీర్చిదిద్దుతుంది. ప్రపంచంలో భారత్ గౌరవాన్ని పెంచడానికి మోడీ నాయకత్వం అవసరం. పేదవారి ఇండ్లలో మరుగుదొడ్ల నిర్మాణం మొదలు దేశానికి అవసరమైన మౌలిక సౌకర్యాలను కల్పించి చంద్రయాన్‌తో అంతర్జాతీయ స్థాయిలో సముచిత స్థానం దక్కింది. మాకు తెలంగాణలో ఈసారి డబుల్ డిజిట్ రావడం ఖాయం. ఇప్పటికే మేం సెలబ్రేషన్స్ మూడ్‌లో ఉన్నాం అని బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్‌రెడ్డి ప్రచారంర నిర్వహించారు. అంతేకాదు అగ్ర నేతలైన మోదీ, అమిత్ షా వంటి నేతల ప్రసంగాలతో తెలంగాణలో తమకు అత్యధిక మెజారిటీ వస్తుందనే ధీమాను కల్పించారు.ఈ ఎన్నికల తర్వాత అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కొత్తగా మార్పులు వస్తాయంటూ ప్రచారం సాగించారు కేసీఆర్. అసెంబ్లీ ఓటమి భారం నుంచి కోలుకుని మళ్లీ బీఆర్ఎస్ క్యాడర్ ను ఉత్సాహపరుస్తూ 16 రోజుల బస్సు యాత్రను విజయవంతంగా పూర్తిచేశారు కేసీఆర్. రానున్న కాలంలో ప్రాంతీయ పార్టీలకే జనం పట్టం కడతారని, జాతీయ పార్టీలు మళ్లీ తమ ఉనికి కోల్పోవడం ఖాయం అంటున్నారు కేసీఆర్. కేంద్రంలో ప్రాంతీయ పార్టీల కూటమిదే అధికారం. ప్రాంతీయ పార్టీలకు మద్దతు ఇచ్చేందుకు కాంగ్రెస్, బీజేపీ క్యూ కట్టయే పరిస్థితులు రాబోతున్నాయి. ఎన్నికల తర్వాత ప్రాంతీయ శక్తుల ఐక్యతను పెంచే ప్రయత్నం చేస్తా. తెలంగాణలో మాకు 12-14 సీట్లు వచ్చే అవకాశమున్నది. తొమ్మిదిచోట్ల కాంగ్రెస్‌కు థర్డ్ ప్లేస్. బీజేపీ సెకండ్ ప్లేస్‌లో ఉన్నా మాకు చాలా దూరంగా ఉన్నది. తెలంగాణకు, కేసీఆర్‌కు మధ్య ఎమోషనల్ బాండింగ్ ఉన్నది. పదవులను, రాజకీయ భవిష్యత్తును పణంగా పెట్టి తెలంగాణ కోసం కొట్లాడాను. ప్రజలకు కూడా ఇది తెలుసు. పదేండ్ల మా పాలనలో ప్రజలు అనుభవించిన ఫలాలు వారి కండ్ల ముందు ఉన్నాయికేంద్రంలో సంకీర్ణం తప్పదని?ఏ ఒక్క పార్టీకీ మెజారిటీ రాదంటూ అప్పుడు బీఆర్ఎస్ అభ్యర్థులు ఎక్కవ సంఖ్యలో గెలిస్తే కేంద్రంలో తమదే హవా అంటూ ప్రచారం కొనసాగించారు. అంతేకాదు రేవంత్ సర్కార్ ఎక్కవ కాలం ఉండదని జోస్యం చెబుతున్నారు.ఈ ఎన్నికలు మూడు పార్టీల కు ప్రతిష్ఠాత్మకంగా మారాయి. మెజార్టీ సీట్లు సాధించి రేవంత్ తన సమర్ధత నిరూపించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. బీజేపీ సైతం ఇక్కడే గురి పెట్టింది. కేసీఆర్ అంచనాలు ఏ మేర నిజం అవుతాయనేది కీలకంగా మారుతోంది. మారుతున్న లెక్కలతో ఎన్నికలు రాజకీయంగా ఉత్కంఠ పెంచుతున్నాయి. జనం అయితే ఓట్లేశారు. ఇక నేతల భవిత ఈవీఎంలలో నిక్షిప్తమై ఉంది. జూన్ 4 వరకూ ఫలితాల కోసం వేచి చూడాల్సిందే.

# మారని హైద్రాబాదీ ఓటర్



**హైదరాబాద్:** ఎప్పటిలాగే గ్రామాల్లో కంటే రాజధాని నగరంలోనే పోలింగ్ శాతం తక్కువగా నమోదైంది. కంపెనీలు సెలవులు ప్రకటించినా.. అవగాహన కార్యక్రమాలు చేపట్టినా.. అభ్యర్థులు విస్తృతంగా ప్రచారం చేసినా హైదరాబాదీ ఓటర్ల తీరు మారలేదు. సెలవు రోజును ఇంటిలో గడపడానికే కేటాయించుకున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, చేవెళ్ల లోక్ సభ నియోజకవర్గాల్లో పోలింగ్ శాతం తక్కువగా నమోదైంది. మరీ ముఖ్యంగా హైదరాబాద్ లోక్ సభ స్థానంలో రాష్ట్రంలోనే అత్యల్పంగా ఓటింగ్ శాతం నమోదైంది. హైదరాబాద్‌లో 1984 నుంచి ఎంఐఎం కుటుంబం లేదా ఎంఐఎం మద్దతున్న అభ్యర్థులు మాత్రమే గెలుస్తూ వస్తున్నారు. రెండు సార్లు చార్మినార్ ఎమ్మెల్యేగా గెలిచిన ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ.. ఆ తర్వాత 2004 నుంచి వరుసగా నాలుగు సార్లు హైదరాబాద్ ఎంపీగా గెలిచారు. ఈ సిట్టింగ్ ఎంపీ మరోసారి హైదరాబాద్ నుంచి బరిలో దిగగా.. బీజేపీ నుంచి కొంపెల్లి మాధవీలత ఆయనపై పోటీ చేస్తున్నారు. ఈ సారి వీరి మధ్య పోటీ రసవత్తరంగా సాగుతుందని, ప్రచారమూ జోరుగా సాగడంతో పోలింగ్ శాతం పెరుగుతుందని చాలా మంది ఆశించారు. కానీ, ఈ సారి కూడా ఉదయం నుంచే హైదరాబాద్ నియోజకవర్గంలో పోలింగ్ నత్తనడకన సాగింది. సాయంత్రం మూడు గంటలకు ఇక్కడ 29.47 శాతం పోలింగ్ నమోదైంది. మూడు గంటలకల్లా గ్రేటర్ స్థానాలు మినహాయిస్తే మరే చోటా 55 శాతానికి తక్కువగా పోలింగ్ నమోదు కాలేదు. పాతబస్తీలోని కొన్ని చోట్ల గడప గడపకు తిరుగుతూ ఓటు వేయాలని అభ్యర్థనలు చేశారు. తలుపు తట్టి మరీ ఓటు వేయాలని విజ్ఞప్తులు చేశారు.గత పార్లమెంటు ఎన్నికల్లోనూ హైదరాబాద్ లోక్ సభ స్థానంలో పోలింగ్ శాతం తక్కువే నమోదైంది. చాలా సార్లు రాష్ట్రంలోని అత్యల్పంగా ఇక్కడే ఓటింగ్ నమోదవుతున్నది. గత 2019 లోక్ సభ ఎన్నికల్లో రాష్ట్రంలో మొత్తంగా 62.77 శాతం పోలింగ్ శాతం నమోదైతే.. హైదరాబాద్‌లోనే అత్యల్పంగా 44.84 శాతం రిపోర్ట్ అయింది. అప్పుడు గరిష్టంగా ఖమ్మంలో 75.3 శాతం నమోదైంది. అంతకుముందు 2014 లోక్ సభ ఎన్నికల్లో ఉమ్మడి ఏపీలో మొత్తంగా 74.34 శాతం పోలింగ్ నమోదవ్వగా.. హైదరాబాద్‌లో 53.30 శాతం నమోదైంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చేవెళ్లలో 60.51 శాతం, మల్కాజ్‌గిరిలో 51.05 శాతం, సికింద్రాబాద్ 53.06 శాతం పోలింగ్ నమోదైంది. 2014లోనూ అత్యల్ప ఓటింగ్ గ్రేటర్ పరిధిలోని మల్కాజ్‌గిరిలో నమోదైంది. అప్పుడు ఓవరాల్‌గా ఏపీలో 74.34 శాతం పోలింగ్ నమోదైంది

# కేసీఆర్ కామెడీ పాలిటిక్స్

**హైదరాబాద్:** ద్యమ సారథిగా, పదేళ్లు తెలంగాణను పాలించిన ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తెలంగాణలో మంచి గుర్తింపు ఉంది. ఇదే సమయంలో కుటుంబ పాలన, అహంకార పూరిత నిర్ణయాలు, మాటలు, ప్రజా సమస్యలను పట్టించుకోకపోవడం తాము చేసిందే అభివృద్ధి అనే భావన.. చివరకు కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి దారితీశాయి. పదవిలో ఉన్నప్పుడు తన వెనుక బలం, బలగం ఉన్నప్పుడు కేసీఆర్ ఏది చెప్పినా తలాడించారు. పదవి పోయాక కేసీఆర్ స్వరం మారిపోయింది. మరోవైపు పార్టీ ఉనికే ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి నెలకొంది. ఈ సమయంలో కూడా కేసీఆర్ కామెడీ పాలిటిక్స్ చేయడం ఇప్పుడు చర్చనీయాంశమైంది.నరేంద్రమోదీతో పోల్చుకుని దేశ రాజకీయాల్లో చక్రం తిప్పాలనుకున్నారు కేసీఆర్. గుజరాత్‌కు మూడుసార్లు ముఖ్యమంత్రి అయిన మోదీ.. తర్వాత దేశానికి ప్రధాని అయ్యారు. రెండు పర్యాయాలు సమర్థవంతంగా పనిచేశారు. ఆయనలాగానే తెలంగాణ మోడల్‌తో దేశ రాజకీయాల్లోకి రావాలని భావించారు. ప్రధాని పదవిపై ఆశలు పెట్టుకున్నారు. ఈమేరు టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చారు. పొత్తుల కోసం ప్రాంతీయ పార్టీల చుట్టూ తిరిగారు. కానీ కేసీఆర్‌ను ఎవరూ నమ్మలేదు. దీంతో సొంతంగా రాజకీయాలు చేస్తానని బీఆర్ఎస్ విస్తరణ చేపట్టారు. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, మధ్యప్రదేశ్‌లోని నేతలకు డబ్బులు ఇచ్చి బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారు.అయితే పార్లమెంటు ఎన్నికలకు ఆరు నెలల ముందు వచ్చిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీ బొక్కబోర్లా పడింది. తెలంగాణ ప్రజలు ఓటుతో కొట్టిన దెబ్బకు కారు షెడ్డుకు పోయింది. ఈ క్రమంలో పార్టీలో ఇన్నాళ్లూ పదవులు అనుభవించిన నేతలు బీఆర్ఎస్‌ను వీడుతున్నారు. ఇప్పటికే చాలా మంది అధికార కాంగ్రెస్‌లో చేరారు. దీంతో పార్టీ ఉనికే ప్రశ్నార్థకమైంది. ఈ తరుణంలో వచ్చిన లోక్‌సభ ఎన్నికల్లో పరువు కోసం పాకులాడుతున్నారు గులాబీ లీడర్లు. కనసీ స్థానాలు గెలవాలని చమటోడ్చారు.పార్టీ ఓడిపోయి.. ఉనికే ప్రశ్నార్థకంగా మారిన తరుణంలోనూ కేసీఆర్‌కు ప్రధాని పదవిపై ఆశ



తగ్గలేదు. లోక్‌సభ ఎన్నికల తర్వాత ప్రాంతీయ పార్టీలతో కూటమి ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అవసరమైతే దేశ రాజకీయాల్లో చక్రం తిప్పుతానని, కుదిరితే ప్రధాని పదవి కూడా చేపడతానని ప్రకటించారు. ఇప్పుడు ఇదే అందరికీ కామెడీగా అనిపిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో ఎన్ని సీట్లు గెలుస్తారో చెప్పలేని స్థితిలో ఉన్న గులాబీ బాస్.. ఎన్నికల తర్వాత మాత్రం జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పుతానని అనడం, ప్రధాని అవుతానని వ్యాఖ్యానించడం చూసి అందరూ నవ్వుకుంటున్నారు. ఉట్టికి ఎగరలేనమ్మ.. ఆకాశానికి ఎగురుతానందట అన్న చందంగా కేసీఆర్ మాటలు ఉన్నాయని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. కేసీఆర్, కేటీఆర్‌పై తెలంగాణ ప్రజలకు ఉన్న కోపం ఇంకా తగ్గలేదు. ఓడిపోయినా అహంకార పూరిత మాటలు మానడం లేదు. దీంతో కేసీఆర్‌ను ఇంకా గట్టిదెబ్బ కొట్టాలన్న భావనలో తెలంగాణ ప్రజలు ఉన్నారు. ఈ తరుణంలో పార్టీని కాపాడుకోవాల్సింది పోయి.. ప్రధాని అవుతాను.. చంక్రం తిప్పుతాను అని అన డం ద్వారా కేసీఆర్ తన స్థాయిని దిగజార్చుకున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణలో కారు స్టీరింగే తిప్పలేని కేసీఆర్.. జాతీయ రాజకీయాల్లో ఏం చక్రం తిప్పుతారు అని ప్రశ్నిస్తున్నారు.

# ఆర్టీసీలో డ్రెస్ కోడ్

**హైదరాబాద్:** తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఆర్టీసీ అధికారులు వారి పరిధిలో పనిచేసే సిబ్బంది ఇకపై సంప్రదాయ వస్త్రధారణ చేయాలని ఆదేశాలు ఇచ్చారు. జీన్స్ ఫ్యాంటులు, టీ షర్టులు ధరించి ఉద్యోగులు విధులకు హాజరు కావొద్దంటూ ఆదేశాలు జారీ చేశారు. అలాంటి వస్త్రధారణలో సంస్థ గౌరవానికి భంగం కలుగుతుందని అందుకే ఇలాంటి నిర్ణయం తీసుకున్నామని సజ్జనార్ తెలిపారు. ఇప్పటిదాకా ఆర్టీసీ డ్రైవర్లు, కండెక్టర్లు కేవలం ఖాకీ డ్రెస్ లో మాత్రమే కనిపించేవారు. ఇక చెక్కింగ్ అధికారులు, సూపర్ వూజర్లు అంతా తెల్లటి వస్త్రాలు ధరించేవారు. అయితే డిపోలు, ఆర్టీసీ కార్యాలయాలలో పనిచేసేవారికి ఒక ప్రత్యేకమైన యూనిఫాం అంటూ లేదు. దీంతో వాళ్ల క్యాజువల్ వస్త్రధారణతో తమ విధులకు హాజరయ్యేవారు. ఈ విసయంపై ఎవరూ పెద్దగా పట్టించుకునేవారు లేకపోవడంతో రంగురంగుల జీన్స్ ఫ్యాంట్లు, కలర్ ఫుల్ టీ షర్టులు ధరించి విధులకు హాజరవుతూ వస్తున్నారు.వీళ్లే కాదు టీఎస్ ఆర్టీసీలో పనిచేసే పెద్ద పోస్టులలో ఉండే ఉన్నతాధికారులు కూడా క్యాజువల్ డ్రెస్సులతో వస్తున్నారు. అయితే ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఈ విసయాన్ని సీరియస్ గా తీసుకున్నారు. ఇటీవల ఆయన తరచూ అధికారులతో గూగుల్ సమావేశాలు నిర్వహిస్తు న్నారు. కొన్ని సందర్భాల్లో డిపో స్థాయి సిబ్బందితో కూడా ఆన్‌లైన్ సమావేశాల్లో ముచ్చటిస్తున్నారు. చాలా సందర్భాల్లో ఉన్నతాధికారులు మొదలు డిపో స్థాయి సిబ్బంది వరకు జీన్స్ ప్యాంట్లు, టీ షర్టుల్లో కనిపిస్తున్నారు. ఇది ఆయనకు చికాకు తెప్పించింది.దేశంలోనే పేరున్న రవాణా సంస్థలో ఇలా ఇష్టం వచ్చిన వస్త్రధారణతో అధికారులు, సిబ్బంది విధుల్లో పాల్గొనటాన్ని ఆయన తప్పుపట్టారు. ఇదే విషయాన్ని ఆయన ఈడీ 'అడ్మిన్) దృష్టికి తీసుకెళ్లారు. ఈమేరకు తాజాగా ఈడీ (అడ్మిన్) లిఖిత పూర్వక ఆదేశాలు జారీ చేశారు. సంస్థకు ఉన్న పేరు, డిపో కార్యాలయాల గౌరవానికి వారి డ్రెస్సింగ్



భంగంగా ఉందంటూ ఆయన అందులో అభిప్రాయపడ్డారు. ఇక నుంచి గౌరవప్రదంగా ఉండే ఫార్మల్ డ్రెస్సుల్లోనే అధికారులు విధుల్లో కనిపించాలని తాజాగా ఆదేశాలు జారీ చేశారు. ఆయా అధికారుల పరిధిలో పనిచేస్తున్న సిబ్బందికి కూడా ఇది వర్తిస్తుందని అందులో పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సు డ్రైవర్లు, కండక్టర్లు ఖాకీ యూనిఫాంలో కనిపిస్తారు. కొన్ని బస్సుల్లో నీలి రంగు యూనిఫాం ఉంటోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ విషయంలో దృష్టి సారించింది. ఆర్టీసీలో అతిపెద్ద సమ్మె విరమణ తర్వాత నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యోగులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంలో సిబ్బంది యూనిఫాంపై ప్రస్తావించారు. మహిళా కండక్టర్లకు యాప్రాన్ అందజేస్తామని చెప్పి.. ఆ యాప్రాన్ ఏ రంగులో ఉండాలో నిర్ధారించేందుకు ఓ కమిటీ వేశారు. రెండు మూడు సమావేశాలు నిర్వహించిన తర్వాత, మెరూన్ రంగులో ఉండే యాప్రాన్‌ను సిఫారసు చేశారు. ఆ మేరకు ఓ ప్రముఖ కంపెనీకి వస్త్రం కొనుగోలు ఆర్డర్ ఇచ్చారు. అయితే ఇప్పుడు ఆ యాప్రాన్ కూడా కనిపించటం లేదు. డ్రైవర్లు, కండక్టర్లకు యూనిఫాం కూడా కొన్నేళ్లపాటు సరఫరా కాలేదు. వారికి ఖాకీ బదులు మరో రంగు ఇవ్వాలన్న అంశం కూడా తెరమరుగైంది.

# బీజేపీ 12 సీట్లు గెలవబోతుంది


**- అహర్నిశలు పనిచేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు - రేవంత్ మాటలు ఆయన అజ్ఞానానికి నిదర్శనంతగిన మూల్యం చెల్లించక తప్పదుఈటల రాజేందర్**



**షామీర్పేట :** తెలంగాణలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, నాయకులు, పార్టీని అభిమానించే లక్షల మంది అభిమానులు, అనేక సంఘాల నాయకులు నిరంతరంగా ఎర్రటి ఎండను కూడా లెక్క చేయకుండా, ఏమున్నా లేకున్నా కష్టాలు వచ్చినా కూడా... ఆ కష్టాలకు ఓర్చి దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ ని మళ్లీ ప్రధాని ని చేయాలన్నటువంటి స్లోగన్ పునికిపించుకున్న తెలంగాణ ప్రజానీకం ఎక్కడికక్కడ వాళ్లకు వాళ్లే పట్టు పట్టి జుట్టు గట్టి భారతీయ జనతా పార్టీని గెలిపిస్తున్న తరుణంలో మీ అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. అమిత్ షా గారు తొలి మీటింగ్ లో 17 సీట్లలో 12 సీట్లు బిజెపి గెలవబోతుందని చెప్పారు. ఇవాళ చూసిన పరిస్థితిని బట్టి తూచా తప్పకుండా 12 సీట్లు పైబడి భారతీయ జనతా పార్టీ గెలుస్తుంది చెప్తున్నాను.రేవంత్ రెడ్డి గారు ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఓడిపోతుందన్న ఫ్రస్టేషన్లో వారు మాట్లాడిన మాట ఆక్షేపనీయంగా ఉంది. 2014లో కాంగ్రెస్ పార్టీ మోడీ దేశానికి ప్రధానమంత్రి అయితే దేశం విచ్ఛిన్నమవుతుందని ఏదైతే మాట్లాడారో ఆ మూర్ఖపు వాదన తప్పని తేలినా.. మళ్లీ అరిగిపోయిన రికార్డు 2024 లో కూడా ఆ మాట మాట్లాడటం ఆయన అజ్ఞానానికే నిదర్శనం అని భావిస్తా ఉన్నాం. ఇలాంటి అజ్ఞానపు మాటలు ఒక ముఖ్యమంత్రి హోదాలో ఉండి మాట్లాడటం అనేది తగదు. తప్పకుండా రాబోయే కాలంలో మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిస్తూ ఉన్నాను.

# అపర భగీరధుడు సర్ ఆర్ధర్ కాటన్

## -నేడు ఆయన జయంతి




**( పెండ్యాల రామ్ కుమార్, మంథని )** మానవ జాతి వికాసానికి సృష్టి అందించిన వరప్రసాదమే సర్ ఆర్థ్ కాటన్. మదరాసు రాష్ట్రంలో వారు అమలు చేసిన నీటి పారుదల పనులు అద్వితీయమైన విజయాలు సాధించాయి. సర్ ఆర్ధర్ కాటన్ దూరదృష్టి, సునిశిత మేధాశక్తి అమోఘం, అద్వితీయం. దక్షిణ భారతావనిలో ఎన్నో నీటి పారుదల రూపకల్పన చేసిన అన్న దాత సర్ ఆర్ధర్ కాటన్ ను ప్రభుత్వం సముచితంగా అనేక బిరుదులతో సన్మానించింది.1803 మే 15వ తేది కాటన్ జన్మించారు. కుటుంబంలో అందరికంటే తల్లి వ్యక్తిత్వ ప్రభావం ఆయనపై పడింది. కాటన్ చిన్నతనం నుంచి మనో వికాసానికి సాహసానికి, ధైర్యానికి, దీక్షకు మారుపేరు. తల్లి ఇచ్చిన శిక్షణ కాటన్ కి ఎంతో ఉపక రించింది. 15 ఏళ్ళ ప్రాయంలో ఇండియాకు వెళ్ళడానికి స్కాలర్ షిప్ పొందారు. 1819 సం?? నికి ఆర్ధర్ కాటన్ జాగ్రత్తగా చదువుకొని మంచి క్రమశిక్షణతో మెలిగి అది స్కాంబి లో చక్కగా విద్యనభ్యసించి ఏ పరీక్షకు హాజరు కాకుండానే రాయల్ ఇంజనీర్ సర్టిఫికేట్ ఆధారంగా ఉద్యోగం సంపాదించారు. 1821 లో 18 సం?? ప్రాయంలో ఇండియాలో ఉద్యోగంలో నియమింపబడ్డారు. 1822 సం??లో అనేక జిల్లాల్లోని చెరువు మరమత్తు పనులను పర్యవేక్షించే పనిని అప్పగించారు. 1824 సం?? వరకు ఈవిధంగా పనిచేసి మద్రాసు దక్షిణాన కొన్ని మైళ్ళ దూరంతో వున్న మిలిటరీ స్థావరమైన థామస్ మౌంట్ దగ్గర భవనాలు నిర్మించడానికి నియమించబడిరి. ఎనిమిదేళ్ళ సర్వీసు అయిన తర్వాత కెప్టెన్ ర్యాంక్ కు ఎదగారు. ఆయల కృషి వల్ల తంజావూరు జిల్లాలోని అనే నిర్మాణపు పనులు పూర్తి అయి రాష్టంతో సంపన్న జిల్లా గా మారింది.1828 - 29 సం?? లలో అనేక ప్రణాళికలకు రూపకల్పన చేశారు. తరువాత అనారోగ్య కారణాలవల్ల ఇంగ్లాండు తిరిగి వెళ్ళనలసి వచ్చింది. 1832 లో తిరిగి ఉద్యోగంలో ప్రవేశించారు. శక్తికి మించిన శ్రమ చేయడం వల్ల తరచు అనారోగ్యానికి గురయ్యేవారు. ఈసారి ఆస్ట్రేలియాకు వెళ్ళవలసి వచ్చింది. అక్కడ వుండగా ఒక ధనవంతుని కుమార్తె ఎలిజబెత్ ని ప్రేమించి వివాహమాడారి. 1841 సం?? లో అక్టోబరు 10వ తేదీన వీరి వివాహం జరిగింది. తరువాత తిరిగి టాస్మోనియా వెళ్ళారు. ఆ సమయంలో రాజమండ్రి జిల్లా పరిస్తితి అద్వాహ్నంగా ఉండేది. గోదావరి తో పారే నీటిని వినియోగించి ఆ భూములను సస్యశ్యామలం చేయటం జరిగింది. అప్పటినుంచీ రాజమండ్రి జిల్లా గోదావరి జిల్లా గా పేరు గాంచింది. గోదావరి నదిపై 12 లక్షల ఎకరాల సాగుకు ఉపయోగపడే ఒక ఆనకట్ట నిర్మించబడింది. ఈ ఆనకట నిర్మాణం ద్వారా ఆయన కన్న కలలు నిజమయ్యాయి. కాల్వలు తరువాత కాల్వలు, పిల్లకాత్వతు, పంట కాల్వలు త్రవ్వడం జరిగింది. 1841 నుండి 45 సం??లు నీటి పారుదల పథకాల అమలుకై ఆయన నిర్విరామ కృషి చేశారు. 1881 వ సం??లో ప్రచురించిన "వీలున్నచోట నీటి పారుదలకు కాల్వలను ఏర్పాటు చేయాలి. వర్షపు నీరు, బావి నీరు, ఇతర విధానాల ద్వారా లభించే నీటి కన్నా భూమిని సారవంతం చేసే ఎరువు గల్గిన నీటుని పొలాలలకు కాల్వల దారా పారించవచ్చును. "ఒక చోటినుండి ఇంకొక చోటికి ఉత్పత్తులను కారు చౌక ఎగుమతి చేయడానికి నీటి కంటే మరొక ఉత్తమ సాధనం లేదు. ఆ కారణంగా నీటి పారుదల కాల్వలను స్టీమ్ బోట్ లు తిరగడానికి వాలుగా నౌకాయాన సౌకర్యాలు కల్పించారు. ధవళేశ్వరం ఆలకట్ట నిర్మాణంలో సర్ ఆర్ధర్ కాటన్ చూపిన ప్రతి భాపాటవాలు నేటికి మరువలేనివి. ఈ బ్యారేజి నిర్మాణం వల్ల గోదావరి డెల్టాలో 13,75,000 టన్నులు, ధాన్యము, 16,38,000 చెరుకు, 34,000 టన్నుల పప్పు ధాన్యము, చిరుధాన్యాలు ఉత్పత్తి అవుతున్నాయి. ఈ వ్యారేజి నిఢిని 3.6. కి.మీ. దేశంతో కెల్ల అతి పెద్దదైల ధవళేశ్వరం బ్యారేజి సర్ ఆర్ధర్ కాటన్ బ్యారేజిగా పిలువ బడుతున్నది. ఇండియాలో పబ్లిక్ వర్క్స్ అనే పుస్తకాన్ని కూడా ఆయన రాసారు. మానవ జాతి మహోదయానికి ఇంజనీరుగా రచయితగా ఆలోచలా పరులుగా శ్రీ కాటన్ చేసిన కృషి చిరస్మరణీయమైంది. ఆయన పేదరిక నిర్మూలనకు కరువు నివారణకు అనేక నీటి పథకాలు అమలు చేసి చరిత్ర ప్రసిద్ధుడైయాడు. ఎన్ని పనులు చేసినా ఆయన సామాన్యుడే. ధర్మాన్ని నిర్వర్తించాడు. అభివృద్ధే ఆయన ఆదర్శం. అందుకే ఆయనను అన్నదాతగా పిలిచేవారు. ప్రజల హృదయాలలో శాశ్విత స్థానాన్ని ఏర్పరచుకొని 1899 జులై 24వ తేది పరమపదించారు.

# చివరి దశకు చేరుకున్న ప్రచారం




హైదరాబాద్, మే 11 : తెలంగాణలోని 17 పార్లమెంటు స్థానాలకు జరిగే ఎన్నికలకు సంబంధించి మరో 48 గంటల్లో ప్రచార పర్వం ముగియనుంది. మే 13న తెలంగాణలో పోలింగ్ జరగనుంది. అయితే, అధికార కాంగ్రెస్ ప్రచారంలో ముమ్మందుకు సాగిపో తుంటే, విపక్ష బీజేపీ మాత్రం అగ్రనేతల సభలకే పరిమితమవు తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలైన బీఆర్ఎస్ తానూ పోటీలో ఉన్నానన్న రీతిలో ప్రచారం సాగిస్తోంది. సాధారణం గా అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే లోక్‌సభ ఎన్నికల ప్రచారం కాస్త డల్‌గా సాగే మాట నిజమే అయినా, ఈసారి తెలంగాణలో అది మరింత డల్‌గా సాగుతోంది. దీనికి తోడు భానుడి భగభగలూ పార్టీ ప్రచారానికి అడ్డంకిగా మారుతున్నాయి. ఈ ఎన్నికల్లో 14 సీట్లు గెలిచి, సత్తా చాటాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పనిచేస్తోంది. దీనికోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నీ తానై వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే తెలంగాణలోని అన్ని స్థానాలతో బాటు కంటోన్మెంట్‌నూ ఆయన చుట్టి వచ్చారు. పలుచోట్ల కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బహిరంగ సభల్లోనూ ఆయన ప్రసంగించారు. పట్టణ, నగర ప్రాంతాల్లో సమయాన్ని సద్వినియోగం చేసుకునేందుకు కార్నర్ మీటింగ్‌లు, రోడ్ షోలను ఆయన నిర్వహిస్తూ, హస్తానికి అండగా నిలవాలని ఆయన కోరుతున్నారు. మరోవైపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే తదితరులు ఈ ప్రచారంలో భాగస్వాములుగా ఉన్నారు. దీనికి తోడు ఎన్నికలు పూర్తయిన తమిళనాడు, కర్ణాటక, కేరళకు చెందిన సీనియర్ నేతలను ఆయా నియోజక వర్గంలో ఏఐసీసీ పరిశీలకులుగా నియమించింది. వీరు ఆయా నియోజక వర్గంలో ఎన్నికల బాధ్యతల్లో ఉన్న మంత్రులతో సమన్వయం చేసుకుని గెలుపు వ్యూహాలు రచిస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉండటంతో ఆయా లోక్‌సభ నియోజక వర్గాల హస్తం పార్టీ ఎమ్మెల్యేలు, ఆయా నియోజక వర్గాల ఇన్‌చార్జ్‌లు మండల, గ్రామ స్థాయి వర కు ప్రచారాన్ని దూకుడుగా తీసుకుపోతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత పార్టీలో చేరిన బీఆర్ఎస్, బీజేపీ నేతలకు వారికి పట్టున్న ప్రాంతాలలో హస్తం పార్టీ ఓట్లు పెంచే బాధ్యతలను ముఖ్యమంత్రి అప్పగించారు. ఈ ఎన్నికల్లో గ్రామ స్థాయిలో మంచి పనితీరు కనబరచిన నేతలకు రాబోయే రోజుల్లో ఇందిరమ్మ కమిటీల్లో స్థానం కల్పిస్తామనే హామీతో కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి, కాంగ్రెస్ పథకాలను వివరిస్తూ, హస్తం గుర్తుకు ఓటేయాలని కోరుతున్నారు. ఈ ఎన్నికల్లో తగిన సీట్లు సాధించి, విపక్ష బీఆర్ఎస్ పోషించే స్థానాన్ని భర్తీ చేయాలని బీజేపీ భావిస్తోంది. అయితే, రాష్ట్ర బీజేపీకి ఇక్కడ చెప్పుకోదగ్గ నాయకులు లేరు. ప్రస్తుత బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తాను పోటీ చేసే సికింద్రాబాద్ సీటుకు, మరో మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తన సీటుకే పరిమితమయ్యారు.

# సైబర్ బాధితుల్లో అక్షరాస్యులే ఎక్కువ



హైదరాబాద్, మే : రోజు రోజుకి పెరిగిపోతున్న సైబర్ నేరాల్లో అధిక సంఖ్యలో చదువుకున్న వ్యక్తులే బాధితులుగా ఉంటున్నారు. తెలంగాణ వ్యాప్తంగా సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి వస్తున్న కాల్స్ ను బట్టి వారి క్వాలిఫికేషన్లను నమోదు చేశారు పోలీసులు. వీరిలో ఎక్కువ సంఖ్యలో గ్రాడ్యుయేట్లే బాధితులుగా ఉన్నట్లు తెలిసింది. చదువుకున్న వ్యక్తులను టార్గెట్ చేస్తున్న సైబర్ ముఠాలు యధేచ్ఛగా వారికి తెలియకుండానే వారి మొబైల్ ఫోన్లో నుండి డబ్బులు కాజేస్తున్నారు. గడచిన ఆరు నెలల వ్యవధి డేటాను పరిశీలిస్తే సైబర్ బారిన పడిన వారిలో సుమారు 38,000 మంది గ్రాడ్యుయేట్లు బాధితులుగా ఉన్నారు. వీరిలో నిరక్షరాశులు కేవలం 800 మంది మాత్రమే బాధితులుగా ఉన్నారు. నిరంతరం సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతున్న బాధితుల సంఖ్య ప్రతిరోజు పెరుగుతూనే ఉంది. హైదరాబాద్ బంజారాహిల్స్ లోని సైబర్ కంట్రోల్ రూమ్ కు 1930 ద్వారా రోజుకు సుమారు 250 కాల్స్ వస్తున్నాయి.. వీరిలో ప్రైవేట్ ఉద్యోగులే అధిక సంఖ్యలో మోసపోతున్నారు. అన్ని తెలిసి కొన్ని చిన్న పొరపాట్ల వల్ల సంబంధంలేని లింకులు క్లిక్ చేసస్తూ మోసపోతున్నారు. ఆరు నెలల వ్యవధిలో సుమారు 30 వేలకు పైగా ప్రైవేటు ఉద్యోగులు తెలంగాణలో సైబర్ నేరగాళ్ల బారినపడి తమ డబ్బులు పోగొట్టుకున్నారు. స్మార్ట్ ఫోన్లు వాడకం ఎక్కువగా ప్రైవేట్ ఉద్యోగులు యువతనే చేస్తుండటంతో వీరినే టార్గెట్ చేసుకున్న సైబర్ ముఠాలు యధేచ్ఛగా తమ టార్గెట్‌ను రీచ్ అవుతున్నారు. వృద్ధులు లేదా రైతులు తక్కువ సంఖ్యలో స్మార్ట్‌ఫోన్లను వాడుతారు కాబట్టి వారు సైబర్ నేరగాల చేతిలో తక్కువగా మోసపోతున్నారు. ఇక తెలంగాణ వ్యాప్తంగా ఎక్కువ సైబర్ మోసాలు జరుగుతున్న కమిషనరేట్లను పరిశీలిస్తే, మొదటి స్థానంలో ఉంది ఐటీ ఉద్యోగులు ఎక్కువగా ఉన్న సైబరాబాద్ ప్రాంతం.


# కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం....



**ఖమ్మం:** బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వర రావు గెలుపును కాంక్షిస్తూ ఖమ్మం నగరం త్రీ టౌన్ పరిధిలోని డివిజన్ లు, ఒన్ టౌన్ పరిధిలోని డివిజన్ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. 14 సంవత్సరాలు తెలంగాణ కోసం అలుపెరుగని పోరాటం చేసి కేసీఆర్ తెలంగాణ ను సాధించారని అన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేసిందన్నారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లో అన్ని సంక్షేమ పథకాలను ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని, అసలు వారికి ఇచ్చే ఉద్దేశం లేదన్నారు. అధికారంలో వచ్చి ఐదు నెలలు గడుస్తున్నా నేటి వరకు పెంచుతామన్న పెన్షన్ పెంచలేదన్నారు. రూ.500 కే గ్యాస్ అన్నారు.. అయ్యిందా అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలకే దిక్కులేదని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు అనేక మర్లు చెప్పా.. మీకు ఇష్టమైన సీరియల్ చూడాలంటే కరెంట్ రెప్పపాటున పోదు.. కానీ కాంగ్రెస్ వచ్చాకా మహిళలు ఇంట్లో చూడగలుగుతున్నారా చెప్పాలన్నారు. నగరంలో త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. తొమ్మిదేళ్ళ క్రింద నగరంలో వాటర్ ట్యాంకర్ లు గల గల తిరిగేవి.. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి త్రాగునీటి పై ప్రత్యేక ప్రణాళిక చేశామని చెప్పారు. గడచిన తొమ్మిది ఎండాకాలం లలో ఒక్క వేసవి లో కూడా త్రాగునీటి కొరత రాకుండా చూశామని, ఎన్నడూ వాటర్ ట్యాంకర్ లు నగరంలో సంచరించేవి కాదన్నారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ అధికారం చేపట్టిన ఐదు నెలక్కునే త్రాగునీటి కి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మళ్ళీ ప్రతి రోజూ వాటర్ ట్యాంకర్ లు గల గల తిరుగుతా ఉన్నాయని వివరించారు. ఖమ్మం లో పారిశుద్యంలో నెంబర్ వన్, త్రాగునీటి పంపిణీలో నెంబర్ వన్, రోడ్లు, సైడ్ కాల్వల నిర్మాణంలో నెంబర్ వన్ ఇలా అనేక కార్యక్రమాల్లో ముందంజలో నిలిపిన అని అన్నారు. ఇదే త్రీ టౌన్ ప్రాంతంలో మురికి కూపంగా ఉన్న గొల్లపాడు ఛానల్ ను రూ.70 కోట్ల తో అభివృద్ధి చేస్తే.. దానికి రూ.170 కోట్లు అని అసెంబ్లీ ఎన్నికల్లో అసత్య ప్రచారం చేసి ప్రజల్లో తప్పుడు సమాచారం పంపారు అని అన్నారు. అప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పని ఇప్పుడు కాంగ్రెస్ ఎందుకు చేయలపోతుంది..? ఇది మీ వైఫల్యం కాదా అని ప్రశ్నించారు.

# కాళేశ్వరం.. విచారణ ముమ్మరం

**హైదరాబాద్ :** ళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీలో మూడు పిల్లర్ల కుంగుబాటు, నిర్మాణంలో ప్రజాధనం దుర్వినియోగం ఆరోపణలపై జ్యుడీషియల్ ఎంక్వైరీ కొనసాగుతోంది. జస్టిస్ పినాకి చంద్రఘోష్ సారథ్యంలో ఎంక్వైరీ కమిషన్ దర్యాప్తు వేగవంతం చేసింది. ఇటీవలే బృందం మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులను క్షేత్రస్థాయిలోసందర్శించింది. బ్యారేజీలను పరిశీలించి సాంకేతిక అంశాలనూ సేకరించింది. ఎన్‌డీఎస్ఏ మధ్యంతర నివేదికతో పాటు క్షేత్రస్థాయి పర్యటనలో తెలుసుకున్న అంశాలు, ప్రజాభిప్రాయ సేకరణలో తమ దృష్టికి వచ్చిన విషయాలు, కాగ్, విజిలెన్స్, సాండ్ రిపోర్టులపై పీసీ ఘోష్ వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. గురువారం బీఆర్కే భవన్‌లో ఇరిగేషన్ అధికారులు, ఈఎన్సీలు నాగేందర్, అనిల్ కుమార్‌లతో భేటీ అయ్యారు. దర్యాప్తును ముమ్మరం చేసి జూన్ 30వ తేదీలోగా రిపోర్టును ప్రభుత్వానికి అందించాలని కమిషన్ భావిస్తున్నది. పీసీ ఘోష్ కమిషన్ విజ్ఞప్తి మేరకు ఎన్‌డీఎస్ఏ మధ్యంతర నివేదికను ప్రభుత్వానికి అందించింది. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కూడా పిల్లర్ల కుంగుబాటుకు కారణం అని ఆ నివేదికలో ఎన్‌డీఎస్ఏ పేర్కొన్నట్టు తెలిసింది.



# పట్టభద్రులు.. ఎవరికి పట్టం కట్టేనో




**వరంగల్ :** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై మూడు ప్రధాన పార్టీలు ఫోకస్ పెట్టాయి. గత ఎన్నికల్లో ఇండిపెండెంట్ గా, ఈసారి అధికార పార్టీ నుంచి బరిలో నిలిచిన తీన్మార్ మల్లన్న ఇప్పటికే ప్రచారాలు మొదలుపెట్టారు. జిల్లాల వారీగా టెలీ కాన్ఫరెన్సులు నిర్వహిస్తూ గ్రాడ్యుయేట్ల ఓపీనియన్స్ తెలుసుకుంటున్నారు. వారితో ఇంటరాక్ట్ అయ్యే ప్రయత్నం చేస్తున్నారు. ఇక బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డి కూడా తనవంతుగా ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆయనకు కొంత పట్టు ఉండగా.. ఎక్కువ ఓటర్లున్న ఖమ్మం, నల్గొండ జిల్లాలపై ఫోకస్ పెట్టారు. ఇక బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డి ఇంకా ప్రచారం మొదలు పెట్టలేదు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లోనైనా గెలిచి ఉనికిని చాటుకోవాలని బీఆర్ఎస్ భావిస్తుండగా.. బీజేపీలో కూడా అదే భావన వ్యక్తమవుతోంది. అధికార పార్టీ అయిన కాంగ్రెస్ లో కొంత జోష్ కనిపిస్తుండగా.. పట్టభద్రులు ఎటువైపు మొగ్గుచూపుతారో చూడాలి. పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ నుంచి ఏనుగుల రాకేశ్ రెడ్డి బరిలో నిలవగా.. బీజేపీ నుంచి ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మరోసారి అధిష్ఠానం అవకాశం కల్పించింది.

# టీటీడీపీ చూపు..ఎటూ వైపు

**ఖమ్మం :** తెలంగాణలో జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో హైదరాబాద్ పరిధిలోని టీడీపీ సానుభూతిపరులు, కార్యకర్తల ఓట్లు ఈసారి ఎవరికి దక్కనున్నాయనే చర్చ ప్రస్తుతం జరుగుతోంది. జీహెచ్ఎంసీ పరిధిలోని సీమాంధ్ర ఓటర్లలోని ఈ రెండు పార్టీల ఓటర్లు గత అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ప్రధాన నేతగా ఉన్న కాంగ్రెస్ పార్టీకే మద్దతుగా నిలిచిన సంగతి తెలిసిందే. అయితే, ఈసారి తెలంగాణ ఎంపీ ఎన్నికల బరి నుంచి ఈ రెండు పార్టీలు తప్పు కున్నాయి. కాగా, ఈ లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ తెలుగుదేశం పార్టీ మద్దతు బీజేపీకేనని బుధవారం టీటీడీపీ ప్రకటించింది. బీజేపీ నేత మాజీఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి టీటీడీపీ నేతలతో చర్చల అనంతరం.. తమ పార్టీ ఈ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీకి మద్దతు ఇవ్వనుందని, పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు నిర్ణయం మేరకే దీనిని ప్రకటిస్తున్నామని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు అరవింద్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ ఎన్నికల్లో టీడీపీ అభిమానులు, కార్యకర్తలు, సానుభూతి పరులు ఎలాంటి బేషజాలకు పోకుండా.. బీజేపీకి ఓటు వేయాలని రెండు పార్టీలు కోరాయి. అయితే, ఈ ప్రకటనతో బీజేపీకి ఒరిగేదేమీ లేదని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. రాష్ట్రంలోని పలు జిల్లాలు, పలు పార్లమెంట్‌స్థానాల్లో టీడీపీకి ఇంకా కేడర్ ఉంది. ఉమ్మడి రంగారెడ్డి, ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పార్టీకి ఇప్పటికీ కొంత పట్టుంది. మల్కాజిగిరి, చేవెళ్ల, భువనగిరి, నల్గొండ, ఖమ్మం, మహబూబాబాద్ సెగ్మెంట్లలో నేటికీ ఆ పార్టీకి కనీస స్థాయి క్యాడర్ ఉండగా, ఖమ్మం, మల్కాజిగిరి సీట్లలో గెలుపోటములను డిసైడ్ చేసే స్థాయిలో నేటికీ టీడీపీకి బలం ఉంది. ఇక.. భువనగిరి స్థానం పరిధిలోని మునుగోడు, ఇబ్రహీంపట్నం.. నల్గొండ పార్లమెంట్ పరిధిలో కోదాడ, మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో భద్రాచలం, పినపాక, ఇల్లందు నియోజకవర్గాల్లో టీడీపీకి పట్టుంది. కానీ గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయకపోవటంతో ఆ పార్టీ బలం వేగంగా తగ్గినా.. ఉనికి మాత్రం నిలిచే ఉంది. తెలంగాణలో నివసిస్తున్న చాలమంది సీమాంధ్రులకు తెలంగాణతో బాటు ఏపీ లోనూ ఓట్లున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికలలో వారిలో చాలామంది ఇక్కడ తమ ఓటును కాంగ్రెస్‌కు, కొన్ని వర్గాలు బీఆర్ఎస్‌కు ఓటు వేశాయి. అయితే, ఈసారి అక్కడ అసెంబ్లీ ఎన్నికలు జరగటంతో వీరిలో చాలామంది అక్కడికి వెళ్లి ఓటు వేయటానికి సిద్ధమవు తున్నారు. మరోవైపు.. ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ, జనసేనలు అక్కడి రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా బీజేపీతో పొత్తు పెట్టుకున్నా, బీజేపీతో పొత్తు టీడీపీ, జనసేన కార్యకర్తలు, నేతలకు ఎవరికీ ఇష్టంగా లేదు. అమరావతిని ధ్వంసం చేస్తుంటే మోదీ చూస్తూ ఉండిపోవటం, చంద్రబాబు అరెస్టు, పవన్ కల్యాణ్, జనసేన కార్యకర్తలు, నేతలను అక్కడి ప్రభుత్వం నానా ఇబ్బందులు పెట్టిన సందర్భంలోనూ ప్రధాని మోదీ ఏనాడూ నోరెత్తి మాట్లాడలేదు.


# బాలీవుడ్ లో అనన్య ఎంట్రీ



టాలీవుడ్ యంగ్ హీరోయిన్ అనన్య గురించి ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు.. జూనియర్ ఆర్టిస్ట్ గా ఎంట్రీ ఇచ్చిన ఈ అమ్మడు తన టాలెంట్ తో హీరోయిన్ గా రాణిస్తుంది.. పలు సినిమాల్లో నటించిన ఈ అమ్మడుకు హీరోయిన్ గా స్కోప్ ఉన్న సినిమాలు తన ఖాతాలో పడలేదు.. కానీ రీసెంట్ గా వచ్చిన తంత్ర సినిమా మాత్రం మంచి హిట్ ను అందించింది.. ఈ జోష్ తో ఇప్పుడు మరో క్రేజీ ప్రాజెక్టు ను అందుకుందని వార్తలు వినిపిస్తున్నాయి.. బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. బాలీవుడ్ లోకి ఈ అమ్మడు ఎంట్రీ ఇవ్వడం ఏంటి అని ఆలోచిస్తున్నారుగా అవును మీరు విన్నది నిజం.. కానీ హీరోయిన్ గా కాదు రైటర్ గా ఎంట్రీ ఇచ్చేసిందట.. 'మల్లేశం' సినిమా డైరెక్టర్ రాజ్ రాచకొండ తీసిన హిందీ సినిమా '8 ఏఎం మెట్రో' సినిమా కథకు తన సహకారం అందించిందట.. ఈ విషయాన్ని స్వయంగా ఆమె చెప్పుకొచ్చింది.. ఆ సినిమా ప్రస్తుతం జీ 5లో స్ట్రీమింగ్ అవుతోంది. కాగా.. ఈ సినిమా మొదట్లో.. అనన్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఒక స్లైడ్ ఉంది. మొత్తానికి అనన్య బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చేసింది.. ఇక సినిమాల విషయానికొస్తే.. రీసెంట్ గా తంత్ర సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా మంచి టాక్ ను అందుకుంది..ఇక 'పొట్టేల్' తో మరో సారి ప్రేక్షకుల ముందుకు రానుంది.



ఆయేషా ఖాన్.. కుర్రాళ్ల క్రష్ లిస్ట్ లోకి ఇటీవల చేరింది ఈ ముద్దుగుమ్మ. ముంబైలో పుట్టిన ఆయేష.. బుల్లితెరపై జూనియర్ ఆర్టిస్ట్ గా తన కెరీర్ ను స్టార్ట్ చేసింది. బాలవీర్ రిటర్న్స్ తో మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఆ తర్వాత తనకు వచ్చిన అవకాశాలను అస్సలు మిస్ చేసుకోకుండా అందుకుంటూ దూసుకుపోతోంది. హిందీ బిగ్ బాస్ షోతో ఫుల్ క్రేజ్ తెచ్చుకున్న ఈ బ్యూటీ.. టాలీవుడ్ లో ఇప్పుడు మంచి ఆఫర్లు దక్కించుకుంటోంది. అయితే ముఖచిత్రం సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన ఆయేష.. టాలీవుడ్ పై ఫుల్ ఫోకస్ పెట్టింది. ఇటీవల ఏం భీమ్ బుష్ సినిమాలో ప్రియదర్శికి జోడీగా నటించి మంచి మార్కులు కొట్టేసింది. ఇక సోషల్ మీడియాలో ఈ అమ్మడు సందడి మాములుగా ఉండదు. ట్రెండింగ్ సాంగ్స్ కు రీల్స్ చేస్తూ ఓ రేంజ్ లో ఫాలోవర్స్ పెంచుకుంటోంది. మెసేజ్ ఓరియంటెడ్ వీడియోలు కూడా పోస్ట్ చేస్తుంటోంది. శారీల్లో అందాల ఆరబోస్తూ నెటిజన్లు క్లీన్ బౌల్డ్ చేస్తోంది. సెగలు పుట్టించే పిక్స్ ను షేర్ చేస్తుంటోంది. తాజాగా కారులో దిగిన ఫోటోలను పోస్ట్ చేసి ట్రెండింగ్ లోకి వచ్చింది. లావెండర్ కలర్ షైనింగ్ టైట్ ఫిట్ డ్రెస్ లో మెరుపులు మెరిపించింది ఆయేషా ఖాన్. ఓ అవార్డు అందుకున్నట్లు క్యాప్షన్ ఇచ్చింది. ఆ అవార్డును పట్టుకుని క్రేజీగా పోజులిచ్చింది. సింగిల్ హ్యాండ్ డ్రెస్ లో వేరే లెవల్ లో స్కిన్ షో చేసింది. ఎద అందాలతో కుర్రాళ్లను కిక్కిచ్చేలా కూర్చుంది. మొత్తానికి ఆమె పిక్స్ ఇప్పుడు నెట్టింట తెగ చక్కర్లు కొడుతున్నాయి.




# అందమే ఆమె ఐశ్వర్యం

తెలుగు, తమిళ్, మలయాళం కన్నడ భాషల్లో నటించి ముద్దుగుమ్మ ఐశ్వర్య మీనన్. తమిళ సినిమా కాదలిల్ సోదప్పువదు ఎప్పడి సినిమాతో సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ఐశ్వర్య మీనన్ తెలుగు లో లవ్ ఫెయిల్యూర్ లో కనిపించి అందరి దృష్టిని ఆకర్షించింది. తెలుగు లో ఖిలాడీ సినిమాతో చాలా కాలం తర్వాత రీ ఎంట్రీ ఇచ్చింది. అయితే అదృష్టం కలిసి రాకపోవడంతో ఆ సినిమా నిరాశ పరిచింది. దాంతో మళ్లీ తెలుగు లో ఈ అమ్మడికి ఆఫర్లు రాలేదు. అయినా కూడా ఏమాత్రం తగ్గకుండా సోషల్ మీడియా ద్వారా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తుంది. కన్నడ , తమిళ భాషల్లో వరుసగా సినిమా ఆఫర్లు దక్కించుకుంటున్న ఈ అమ్మడు ముందు ముందు మళ్లీ తెలుగు లో నటించాలని కోరుకుంటున్నట్లుగా ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. తాజాగా నెట్టింట ఈ ఫోటోలను షేర్ చేయడం ద్వారా ఐశ్వర్య మీనన్ వార్తల్లో నిలిచింది. ప్రకృతి అందాల మధ్య అందమైన ఐశ్వర్య మీనన్ అందంను చూస్తూ ఉంటూ చూపు తిప్పనివ్వడం లేదు అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇంతటి అందగత్తెకు తెలుగు లో ఆశించిన ఆఫర్లు రాకపోవడం విడ్డూరం అనేది కొందరి అభిప్రాయం.



# ఈ ఆర్థిక సంవత్సరంలో కేంద్రానికి చెల్లించనున్న ఆర్బీఐ...!



న్యూఢిల్లీ: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఈ ఆర్థిక సంవత్సరానికి (2024-25)గాను కేంద్ర ప్రభుత్వానికి దాదాపు లక్ష కోట్ల రూపాయల డివిడెండ్‌ను చెల్లించవచ్చని తెలుస్తున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కోసం ఈ ఏడాది ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో మోదీ సర్కారు ప్రకటించిన బడ్జెట్‌లో ఆర్బీఐతోపాటు ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి రూ. 1.02 లక్షల కోట్ల డివిడెండ్ రావచ్చని అంచనా వేశారు. గత ఆర్థిక సంవత్సరానికి (2023-24)గాను తెచ్చిన బడ్జెట్‌కు సంబంధించి తర్వాతి కాలంలో చేసిన సవరణల్లో ఇది రూ. 1.05 లక్షల కోట్లుగా ఉన్నది. నిజానికి తొలుత రూ. 48,000 కోట్లుగానే అంచనా వేశారు. అయితే అంతకుముందు ఆర్థిక సంవత్సరానికి (2022-23)గాను ఆర్బీఐ రూ. 87,416 కోట్ల డివిడెండ్‌ను చెల్లించింది. దీంతో బడ్జెట్ అంచనాలు పెరిగాయి. ఇక ఈసారి అంచనాలో సుమారు లక్ష కోట్లు ఆర్బీఐ నుంచే డివిడెండ్‌గా వెళ్లవచ్చన్నదే ఇక్కడ ప్రాధాన్యతాంశం. మరోవైపు ఈ డివిడెండ్‌ను చెల్లించేందుకు ఆర్బీఐ సైతం తగువిధంగా సిద్ధమవుతున్నట్టు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నివేదిక ద్వారా తెలుస్తున్నది. కేంద్ర ప్రభుత్వానికి ఏటేటా ఆర్బీఐ అంతంత మొత్తాల్లో డివిడెండ్లు చెల్లించడం వెనుక.. ఆర్బీఐ రిజర్వుల్లో ఉన్న విదేశీ కరెన్సీ ఆస్తులే కీలకంగా నిలుస్తున్నాయి. వడ్డీ ఆదాయం కూడా ప్రధాన భూమికే పోషిస్తున్నది. ఆర్బీఐ రిజర్వుల్లో 70 శాతం విదేశీ కరెన్సీ ఆస్తులే. 20 శాతం దేశీయ ప్రభుత్వ బాండ్లున్నాయి. వీటితోపాటు ఆర్బీఐ నిర్వహించే వివిధ ద్రవ్య కార్యకలాపాలతో వచ్చే ఆదాయం పెద్ద మొత్తంలో ఉంటున్నది. అయితే ఫారెక్స్ మార్కెట్‌లో ఒడిదొడుకులు.. ఆర్బీఐకి షాక్ ఇస్తున్నాయి. మొత్తానికి అధిక ద్రవ్యోల్బణం, వర్షాభావ పరిస్థితులు, అంతర్జాతీయ ప్రతికూల పరిణామాలు సవాల్ విసురుతున్న ప్రస్తుత తరుణంలో ఆర్బీఐ దగ్గర తగినన్ని నగదు నిల్వలుండాల్సిన అవసరం ఉందని ఆర్థిక విశ్లేషకుల మాట. దేశ ఆర్థిక, ద్రవ్య వ్యవస్థలకు ఆర్బీఐనే వెన్నెముక. అలాంటి ఆర్బీఐని కూడా ప్రభుత్వ రంగ సంస్థల్లో ఒకటిగా మోదీ సర్కారు చూడటం కలవరపెడుతున్నది. అందుకు ఈ అధిక డివిడెండ్ చెల్లింపులే నిదర్శనం. మోదీ హయాంలో ఆర్బీఐ చెల్లించిన డివిడెండ్లు రూ. 6,62,455 కోట్లుగా ఉన్నాయి. 2023-24 డివిడెండ్‌నూ కలిపితే రూ. 7 లక్షల కోట్లపైనే. నిజానికి ఆర్బీఐ దగ్గరున్న మిగులు నిల్వలపై ఎప్పట్నుంచో కన్నేసిన బీజేపీ ప్రభుత్వం.. వాటిని ఎలాగైనా సొంతం చేసుకోవాలనే చూస్తూ వస్తున్నది.

# బంగారు అభరణాలపై హాల్‌మార్క్ సిస్టమ్ ఎలా పని చేస్తుంది?

## దీని ప్రయోజనం ఏమిటి?

ముందుగా బంగారు ఆభరణాలకు హాల్‌మార్కింగ్ అంటే ఏమిటో తెలుసుకుందాం? ఈ విషయం అర్పిత్‌కి కూడా ఉపయోగపడింది. గోల్డ్ హాల్‌మార్కింగ్ వ్యవస్థను భారత ప్రభుత్వానికి చెందిన 'బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్' ప్రారంభించింది. హాల్‌మార్క్ అనేది ఏదైనా ఆభరణంలో బంగారం పరిమాణం, స్వచ్ఛతను సూచించే ప్రభుత్వ ముద్ర లాంటిది. అర్పిత్ తన భార్యకు బంగారు నగలు బహుమతిగా ఇవ్వాలని చాలా కాలంగా ప్లాన్ చేస్తున్నాడు. దీని కోసం అతను అక్షయ తృతీయ సందర్భంగా అఖా తీజ్ సరైనదని భావించాడు. ఎందుకంటే ఈ రోజు బంగారంపై మంచి ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి. కానీ అర్పిత్‌కు బంగారం నాణ్యత, స్వచ్ఛత గురించి పెద్దగా అవగాహన లేదు. అప్పుడు ఎవరో అతనికి హాల్‌మార్క్ బంగారు ఆభరణాల గురించి చెప్పారు. హాల్‌మార్క్ గోల్డ్ జ్యువెలరీ సిస్టమ్ ఎలా పనిచేస్తుందో, మీ జేబుపై ఎలాంటి ప్రభావం చూపుతుందో కూడా తెలుసుకుందాం. ముందుగా బంగారు ఆభరణాలకు హాల్‌మార్కింగ్ అంటే ఏమిటో తెలుసుకుందాం? ఈ విషయం అర్పిత్‌కి కూడా ఉపయోగపడింది. గోల్డ్ హాల్‌మార్కింగ్ వ్యవస్థను భారత ప్రభుత్వానికి చెందిన 'బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్' ప్రారంభించింది. హాల్‌మార్క్ అనేది ఏదైనా ఆభరణంలో బంగారం పరిమాణం, స్వచ్ఛతను సూచించే ప్రభుత్వ ముద్ర లాంటిది. తద్వారా వినియోగదారుడు తాను కొనుగోలు చేసిన ఉత్పత్తిలో ఎటువంటి లోపం లేదని భరోసా ఇవ్వవచ్చు. ఉదాహరణకు మీరు ఎప్పుడైనా ప్రెషర్ కుక్కర్‌ని కొనుగోలు చేసినట్లయితే, మీరు దానిపై భద్రతా ముద్రను చూసి ఉండాలి. మీరు టీవీ, ఫ్రిజ్, ఏసీలో ఐఎస్ఐతో పాటు స్టార్ రేటింగ్‌ను కూడా చూసి ఉండాలి. తద్వారా మీ వస్తువు ఎంత విద్యుత్‌ని వినియోగిస్తుందనే దానిపై మీరు నమ్మకంగా ఉండవచ్చు. పట్టు , చేనేత దుస్తులపై కూడా ప్రభుత్వం వివిధ రకాల హాల్‌మార్క్‌లను ఇస్తుంది.



**హాల్‌మార్క్ సిస్టమ్ ఎలా పని చేస్తుంది?**

హాల్‌మార్క్‌ల కోసం భారత ప్రభుత్వం క్రమం తప్పకుండా లైసెన్స్‌లను జారీ చేస్తుంది. సరైన పరికరాల సహాయంతో బంగారు లేదా వెండి ఆభరణాలపై హాల్‌మార్క్‌ను గుర్తించడం లైసెన్స్ హోల్డర్ బాధ్యత. స్వర్ణకారులు తమ ఆభరణాలపై హాల్‌మార్క్ గుర్తును పెట్టుకోలేరు. హాల్‌మార్క్ గుర్తు త్రిభుజం ఆకారంలో ఉంటుంది. దానితో పాటు బంగారు వస్తువు 22 క్యారెట్ లేదా 24 క్యారెట్ అని రాసి ఉంటుంది. నేడు దేశంలోని 766 జిల్లాల్లో హాల్‌మార్కింగ్ సౌకర్యం అందుబాటులో ఉంది.

**హాల్‌మార్క్ చేయడం వల్ల ప్రయోజనం ఏమిటి?**

ఇప్పుడు హాల్‌మార్క్ చేయడం వల్ల ప్రయోజనం ఏమిటి? హాల్‌మార్కింగ్ మిమ్మల్ని మోసం నుండి రక్షించడానికి, స్వచ్ఛతకు హామీ ఇస్తుంది. దీని సహాయంతో మీరు దేశవ్యాప్తంగా మీ బంగారానికి సరైన ధరను కూడా పొందుతారు. మీరు దేశంలో ఎక్కడైనా హాల్‌మార్క్ ఆభరణాలను విక్రయించడానికి వెళ్లినా, మీకు తగిన ధర లభిస్తుంది. అంటే మీరు మీ పాత బంగారాన్ని విక్రయించడానికి వెళ్లినప్పుడు, మీకు 22 క్యారెట్లకు బదులుగా 22 క్యారెట్లకు అదే రేటు లభిస్తుంది. స్థానిక ఆభరణాల వ్యాపారి ఎవరూ మీకు 18 క్యారెట్‌లకు సమానమైన ధరను ఇవ్వలేరు. మీ బంగారు ఆభరణాలు లేదా నాణెంపై హాల్‌మార్క్ గుర్తు ముద్రించినప్పుడల్లా, దానితో పాటు 6 అంకెల ఆల్ఫాన్యూమరిక్ కోడ్ కూడా ముద్రిస్తారు. ఈ కోడ్ నిజ సమయంలో రూపొందిస్తారు. ఇది ప్రతి ఆభరణం లేదా ఉత్పత్తికి భిన్నంగా ఉంటుంది. బంగారు వస్తువులకు ఆధార్ కార్డ్ లాగానే ఇది పనిచేస్తుంది. హాల్‌మార్క్ మీ ఆభరణాలు చేతితో తయారు చేయబడిందా లేదా యంత్రం ద్వారా తయారు చేయబడిందా అని కూడా మీకు తెలియజేస్తుంది.

**హాల్‌మార్క్ బంగారు ఆభరణాలు ఎంత ఖరీదైనవి?**

అర్పిత్ హాల్‌మార్క్ ఆభరణాలను కొనుగోలు చేసినప్పుడు, దానిపై ఉన్న ఛార్జీలు, బంగారంపై పన్ను మొదలైన వాటి గురించి అతనికి తెలియదు.

# ఆస్పత్రిలో చేరకుండానే ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసుకోవచ్చు




పెరుగుతున్న ద్రవ్యోల్బణం చౌకగా అయ్యే చికిత్సలను దెబ్బతీసింది. మీ వద్ద డబ్బు లేకుంటే అకస్మాత్తుగా ఏదైనా తీవ్రమైన వ్యాధి బారిన పడితే, అప్పుల బాధతో మృత్యువును ఎదుర్కోవాల్సి వస్తుంది. అయితే, ఒక వ్యక్తి సకాలంలో ఆరోగ్య బీమా పథకాన్ని కొనుగోలు చేస్తే, అతను ఈ రెండు సమస్యలను ఎదుర్కోవాల్సిన అవసరం లేదు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం చౌకగా అయ్యే చికిత్సలను దెబ్బతీసింది. మీ వద్ద డబ్బు లేకుంటే అకస్మాత్తుగా ఏదైనా తీవ్రమైన వ్యాధి బారిన పడితే, అప్పుల బాధతో మృత్యువును ఎదుర్కోవాల్సి వస్తుంది. అయితే, ఒక వ్యక్తి సకాలంలో ఆరోగ్య బీమా పథకాన్ని కొనుగోలు చేస్తే, అతను ఈ రెండు సమస్యలను ఎదుర్కోవాల్సిన అవసరం లేదు. అంటే, తీవ్రమైన అనారోగ్యం సంభవించినప్పుడు బీమా కంపెనీ మొత్తం చికిత్స ఖర్చును ఆరోగ్య పథకం ద్వారా చెల్లిస్తుంది. మీరు ఆరోగ్య బీమాను కొనుగోలు చేయాలని ఆలోచిస్తున్నట్లయితే ఔట్‌పేషెంట్ డిపార్ట్‌మెంట్ (ఓపీడీ) ప్రయోజనాల వంటి ప్లాన్‌లు తప్పనిసరిగా జోడించబడేలా మీరు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. పెరుగుతున్న ద్రవ్యోల్బణం దృష్ట్యా కనీసం రూ. 10 లక్షల బీమా పథకాన్ని కొనుగోలు చేయాలని బీమా నిపుణులు చెబుతున్నారు. మీరు మీ కుటుంబంతో కలిసి ఫ్లోటర్ ప్లాన్‌ని కొనుగోలు చేయాలని ఆలోచిస్తున్నట్లయితే, మీరు బీమా నిపుణుడితో మాట్లాడాలి. మీరు మీ బీమా ప్లాన్‌కు ఓపీడీ ప్రయోజనాలను జోడిస్తే మీరు ఎప్పుడైనా అనారోగ్యానికి గురైతే, మీరు చికిత్స కోసం ఆసుపత్రికి వెళ్లవలసి ఉంటుంది. కానీ తీవ్రమైన సమస్య లేనందున, మిమ్మల్ని అనుమతించకుండానే డాక్టర్ మిమ్మల్ని డిశ్చార్జ్ చేస్తారు. అటువంటి పరిస్థితిద, ప్లాన్‌లో ఈ ప్రయోజనాలు ఉన్నందున క్లెయిమ్ సులభంగా అందుబాటులో ఉంటుంది. ఆసుపత్రిలో చేరితే తప్ప ఇన్సూరెన్స్ క్లెయిమ్ రాదని తరచుగా ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. సాధారణ ఆరోగ్య బీమాలో కవర్ చేయదు. కానీ దానిని రైడర్‌గా జోడించవచ్చు. కవర్‌లో డాక్టర్ సంప్రదింపులు, మందులు, వైరల్ జ్వరం వంటి చిన్న అనారోగ్యాలు ఉంటాయి. ఓపీడీ ఖర్చులను క్లెయిమ్ చేయడానికి, డాక్టర్ ప్రిస్క్రిప్షన్, వైద్య ఖర్చుల వివరాలను బీమా కంపెనీకి సమర్పించాలి. చాలా కంపెనీలు మొత్తం బీమా మొత్తం కంటే చాలా తక్కువగా ఓపీడీ ఖర్చు మొత్తాన్ని నిర్ణయిస్తాయి. చాలా ప్లాన్‌లలో పాలసీ వ్యవధిలో ఓపీడీ ఖర్చు క్లెయిమ్ ఒక్కసారి మాత్రమే అనుమతించబడుతుంది. అయితే, ఒక వ్యక్తి సకాలంలో ఆరోగ్య బీమా పథకాన్ని కొనుగోలు చేస్తే, అతను ఈ రెండు సమస్యలను ఎదుర్కోవాల్సిన అవసరం లేదు. ఓపీడీ ఖర్చులను క్లెయిమ్ చేయడానికి, డాక్టర్ ప్రిస్క్రిప్షన్, వైద్య ఖర్చుల వివరాలను బీమా కంపెనీకి సమర్పించాలి. చాలా కంపెనీలు మొత్తం బీమా మొత్తం కంటే చాలా తక్కువగా ఓపీడీ ఖర్చు మొత్తాన్ని నిర్ణయిస్తాయి. చాలా ప్లాన్‌లలో పాలసీ వ్యవధిలో ఓపీడీ ఖర్చు క్లెయిమ్ ఒక్కసారి మాత్రమే అనుమతించబడుతుంది. అంటే, తీవ్రమైన అనారోగ్యం సంభవించినప్పుడు బీమా కంపెనీ మొత్తం చికిత్స ఖర్చును ఆరోగ్య పథకం ద్వారా చెల్లిస్తుంది. మీరు ఆరోగ్య బీమాను కొనుగోలు చేయాలని ఆలోచిస్తున్నట్లయితే ఔట్‌పేషెంట్ డిపార్ట్‌మెంట్ (ఓపీడీ) ప్రయోజనాల వంటి ప్లాన్‌లు తప్పనిసరిగా జోడించబడేలా మీరు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. పెరుగుతున్న ద్రవ్యోల్బణం దృష్ట్యా కనీసం రూ. 10 లక్షల బీమా పథకాన్ని కొనుగోలు చేయాలని బీమా నిపుణులు చెబుతున్నారు. మీ వద్ద డబ్బు లేకుంటే అకస్మాత్తుగా ఏదైనా తీవ్రమైన వ్యాధి బారిన పడితే, అప్పుల బాధతో మృత్యువును ఎదుర్కోవాల్సి వస్తుంది. అయితే, ఒక వ్యక్తి సకాలంలో ఆరోగ్య బీమా పథకాన్ని కొనుగోలు చేస్తే, అతను ఈ రెండు సమస్యలను ఎదుర్కోవాల్సిన అవసరం లేదు.

# 10 దేశాల్లో అందుబాటులోకి యూపీఐ పేమెంట్స్...!




దేశంలో బ్యాంకింగ్ రంగం వేగంగా డిజిటిలైజ్ అవుతోంది. ఇప్పటికే దాదాపు అన్ని చోట్ల క్యాష్ లెస్ లావాదేవీలు జరుగుతున్నాయి. మారుమూల గ్రామాల నుంచి పట్టణాలు నగరాల వరకూ అందరూ నగదు రహిత లావాదేవీలు చేస్తున్నారు. ముఖ్యంగా యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ ఫేస్(యూపీఐ) అందుబాటులోకి వచ్చాక ఇది మరింత సులభతరం అయ్యింది. దేశ పౌరులందరికీ వివిధ బ్యాంకులకు సంబంధించిన యూపీఐ ఆప్షన్లు అందుబాటులో ఉన్నాయి. అయితే ప్రవాస భారతీయ(ఎన్ఆర్ఐ) వినియోగదారులకు మాత్రం అవకాశం లేదు. ఈ నేపథ్యంలో దేశంలోని ప్రముఖ ప్రైవేటు బ్యాంకు అయిన ఐసీఐసీఐ తన ఎన్ఆర్ఐ వినియోగదారులకు శుభవార్త చెప్పింది. యూపీఐ పేమెంట్ సిస్టమ్ ను ఎన్ఆర్ఐ వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చినట్లు ప్రకటించింది. ఇప్పుడు ఎన్ఆర్ఐ వినియోగదారులు కూడా తమ మొబైల్ నంబర్ల ద్వారా మన దేశంలో ఇన్ స్టంట్ పేమెంట్స్ అంటే తక్షణ చెల్లింపులు చేయొచ్చని పేర్కొంది. దీని వల్ల రోజువారీ లావాదేవీలు, చెల్లింపులు బాగా పెరుగుతాయని బ్యాంకు అంచనా వేస్తోంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం. ఎన్ఆర్ఐ వినియోగదారులకు యూపీఐ అందుబాటులోకి వచ్చినట్లు ఐసీఐసీఐ బ్యాంకు ఓ ప్రకటనలో వెల్లడించింది. ఎక్స్ వేదికగా బ్యాంకు అధికారిక పేజీపై దీనికి సంబంధించిన వివరాలను పోస్ట్ చేసింది. ఎన్ఆర్ఐ వినియోగదారులు ఇకపై తమ ఫోన్ నంబర్ తోనే యూపీఐ పేమెంట్లు చేయొచ్చని పేర్కొంది. యుటిలిటీ బిల్లులు, అలాగే ఇ-కామర్స్ లావాదేవీల కోసం భారతదేశంలోని ఐసీఐసీఐ బ్యాంక్‌లో ఉన్న వారి ఎన్ఆర్ఈ/ ఎన్ఆర్ఓ బ్యాంక్ ఖాతాతో నమోదు చేసుకున్న వారి మొబైల్ నంబర్‌తో చెల్లింపులు చేయవచ్చని పేర్కొంది.

# త్వరలో మార్కెట్లోకి ఎగిరే కార్లు..!



మహీంద్రా గ్రూప్ ఛైర్మన్, ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ మహీంద్రా సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటారు. వివిధ విషయాలపై ఆసక్తికర ట్వీట్లను షేర్ చేస్తూ నెటిజన్లను ఎక్కువగా ఆకర్షిస్తుంటారు. అందుకే ఆయనకు సోషల్ మీడియాలో విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఇప్పుడు అతను దేశంలోనే మొట్టమొదటి ఫ్లయింగ్ ట్యాక్సీని చూపించారు. ఆనంద్ మహీంద్రా ఈ ఎగిరే కారు ఫీచర్ల గురించిన సమాచారాన్ని కూడా పంచుకున్నారు. భారతదేశపు మొట్టమొదటి ఎలక్ట్రిక్ టాక్సీని తయారు చేసేందుకు ఐఐటీ మద్రాస్ ఈప్లేన్ కంపెనీని ఏర్పాటు చేస్తోందని ఆయన వెల్లడించారు. రవాణా ప్రపంచంలో ఇది ఒక ఆవిష్కరణ అని ఆయన పేర్కొన్నారు. వచ్చే ఏడాది నాటికి భారత్‌లో విడుదలయ్యే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఆనంద్ మహీంద్రా తన సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఎయిర్ టాక్సీ ఫోటోలను షేర్ చేశారు.

# 20 వేల కోట్లు ఖర్చు చేసినా గంగ ఎందుకు మురికి పట్టింది?



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ తాను దత్తత తీసుకున్న వారణాసి గ్రామాలను ఎందుకు వదిలేశారని, రూ. 20 వేల కోట్లు ఖర్చు చేసినా గంగా నది ఎందుకు మురికిగా తయారైందని కాంగ్రెస్ మంగళవారం ప్రశ్నించింది. ప్రధాని మోడీ వారణాసి నుంచి తన నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన రోజుల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ స్పందిస్తూ, మాజీ ప్రధాని కానున్న మోడీ వారణాసిలో తన 'వైఫల్యాలకు' సమాధానం ఇవ్వాలని కోరారు. 'ఇప్పటి ప్రశ్నలు: రూ. 20 వేల కోట్లు వ్యయం చేసిన తరువాత గంగ ఎందుకు మురికి పట్టింది? తాను 'దత్తత' తీసుకున్న వారణాసి గ్రామాలను ప్రధాని ఎందుకు వదిలేశారు? వారణాసిలో మహాత్మా గాంధీ వారసత్వ సంపద విధ్వంసానికి ప్రధాని ఎందుకు కృతనిశ్చయంతో ఉన్నారు?' అని రమేష్ 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు. మోడీ 2014లో వారణాసికి వచ్చినప్పుడు 'మా గంగా నే ముఝే బులాయా హైహ' (గంగా మాత నన్ను పిలిచింది) అని చెప్పారని, పవిత్ర గంగ జలాలను పరిశుద్ధం చేస్తానని వాగ్దానం చేశారని, కానీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆయన 'ఆపరేషన్ గంగ' పేరును 'నమామి గంగే'గా మార్చారని రమేష్ విమర్శించార. 'పది సంవత్సరాల తరువాత 'నమామి గంగే' ప్రాజెక్ట్ ప్రభుత్వ ఖజానా నుంచి రూ. 20 వేల కోట్లక పైగా ఖర్చు చేయించింది. ఫలితాలు ఇవిగో: కలుషిత నది ప్రాంతాలు 51 నుంచి 66కు పెరిగాయి. ప్రమాదకర బ్యాక్టీరియా సురక్షిత స్థాయిల కన్నా 40 రెట్లు అధికంగా ఉందని, యాంటీబయాటిక్ నిరోధక బ్యాక్టీరియా ఇప్పుడు ఆ నీటిలో కనిపిస్తోందని 71 శాతం పర్యవేక్షక కేంద్రాలు తెలిపాయి' అని ఆయన పేర్కొన్నారు. పన్ను చెల్లింపుదారుల డబ్బులో రూ. 20 వేల కోట్లు ఎక్కడికి వెళ్లాయి? అవినీతిలో, నిర్వహణ లోపంలో ఎంత డబ్బు మళ్లించారు? తుదకు గంగా మాతనూ మోసగించిన వ్యక్తిని వారణాసి ప్రజలు ఏవిధంగా విశ్వసిస్తారు?' అని రమేష్ ప్రశ్నించారు. వారణాసి నగరం వెలుపల గల ఎనిమిది గ్రామాలను ప్రధాని 'దత్తతకు తీసుకున్నారు' అని, కాని గత మార్చి వాస్తవ నివేదిక ప్రకారం 'స్మార్ట్ పాఠశాలలు', ఆరోగ్య సౌకర్యాలు, గృహవసతికి సంబంధించి బడా వాగ్దానాలు చేసినప్పటికీ ఆ గ్రామాల్లో పది సంవత్సరాల్లో పురోభివృద్ధి ఏమీ లేదని కూడా రమేష్ విమర్శించారు. 'ప్రధానిస్వదేశంలో గాంధేయ సంస్థలను ధ్వంసం చేస్తూ విదేశాల్లో గాంధీజీపై ఎందుకు ప్రశంసలు కొనసాగిస్తున్నారు? తనకు గాంధీపై కన్నా గాడ్సేపైనే అభిమానం అనిఆయన బాహాటంగా అంగీకరిస్తారా?' అని కూడా రమేష్ ప్రశ్నించారు.

# మద్యం పాలసీ కేసులో నిందితురాలిగా ఆప్

**- ఒక కేసులో రాజకీయ పార్టీని నిందితురాలిగా చేర్చడం ప్రథమం**

**- కోర్టుకు తెలిపిన దర్యాప్తు సంస్థ ఇడి - సిసోడియా బెయిల్ పిటిషన్‌కు అభ్యంతరం**





న్యూఢిల్లీ : మద్యం పాలసీ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)ను నిందితురాలిని చేయనున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) మంగళవారం ఢిల్లీ హైకోర్టుకు తెలియజేసింది. ఆప్ చీఫ్, ఢిల్లీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్‌తో సహా పార్టీ కీలక నేతలు ముగ్గురు ఈ కేసులో ఇప్పటికే జైలుకు వెళ్లిన విషయం విదితమే. కాగా, ఒక కేసులో ఒక రాజకీయ పార్టీని నిందితురాలిగా చేర్చడం ఇదే మొదటి సారి కాగలదు. కేసులో అనుబంధ చార్జిషీట్ దాఖలు చేయనున్నట్లు, పార్టీని కూడా నిందితురాలిగా చేర్చనున్నట్లు దర్యాప్తు సంస్థ కోర్టుకు తెలిపింది. ఆప్ నేత, ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా బెయిల్ పిటిషన్‌ను కోర్టు విచారిస్తోంది. ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో సిసోడియా బెయిల్ అభ్యర్థనను వ్యతిరేకిస్తూ ఇడి కోర్టుకు ఆ విషయం తెలిపింది.

కేసులో అభియోగాల నమోదు ప్రక్రియను జాప్యం చేసేందుకు నిందితులు సంఘటిత యత్నాలు చేస్తున్నారని ఇడి న్యాయవాది ఆరోపించారు. సిసోడియాకు బెయిల్ కోరుతూ ఆయన న్యాయవాది మనీలాండరింగ్, అవినీతి కేసులో ఇడి, సిబిఐ ఇంకా అరెస్టులు జరుపుతూనే ఉన్నాయని, విచారణ త్వరగా ముగిసే అవకాశం లేదని కోర్టుకు నివేదించారు. ఎక్సైజ్ పాలసీ కుంభకోణంలో మనీ లాండరింగ్ వ్యవహారాన్ని ఇడి దర్యాప్తు చేస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారానికి వీలుగా కేజ్రీవాల్‌కు సుప్రీం కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన కొన్ని రోజుల తరువాత ఇడి ఆ విషయం తెలియజేసింది. ఆప్‌ను నిందితురాలిగా చేర్చడం గురించి సుప్రీం కోర్టు నిరుడు అక్టోబర్‌లో ప్రస్తావించింది.

ఇడి వాదనల ప్రకారం మద్యం పాలసీ కేసులో ఆప్ ముడుపులు అందుకున్నట్లయితే రాజకీయ పార్టీని ఎందుకు నిందితురాలిగా ప్రస్తావించడంలేదని సుప్రీం కోర్టు దర్యాప్తు సంస్థను అడిగింది. 'మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ)కు సంబంధించినంత వరకు మీ మొత్తం కేసు ఒక రాజకీయ పార్టీకి ప్రయోజనాలు అందాయి. ఆ రాజకీయ పార్టీని ఇప్పటికీ నిందితురాలిగా, కక్షిదారుగా చేర్చలేదు. దానికి మీరు ఎలా సమాధానం ఇస్తారు? మీ వాదన ప్రకారం రాజకీయ పార్టీ లబ్ధిదారు' అని న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, ఎస్‌వి భట్టితో కూడిన ధర్మాసనం పేర్కొన్నది. తమ ప్రశ్న 'ఏ రాజకీయ పార్టీని ఇరికించడానికి కాదు' అని, 'కేవలం ఒక న్యాయపరమైన ప్రశ్న' అని ఆ మరునాడు కోర్టు స్పష్టం చేసింది.

# పాక్ సరిహద్దులో 49 డ్రోన్లు స్వాధీనం



న్యూఢిల్లీ : దేశంలో ప్రస్తుతం సాగుతున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎంసిసి) అమలులో ఉన్న ఈ అరవై రోజుల్లో భారత్, పాకిస్తాన్ అంతర్జాతీయ సరిహద్దులో 49 డ్రోన్లను కూల్చివేయడమో, స్వాధీనం చేసుకోవడమో జరిగిందని తాజా డేటా వల్ల తెలుస్తోంది. పాకిస్తాన్ నుంచి ప్రయోగించిన, భారత పంజాబ్ ప్రాంతంలో, రాజస్థాన్‌లో ప్రవేశించిన, ప్రధానంగా ఈ చైనా తయారీ యుఎవిల స్వాధీనం 2022 దరిమిలా జనవరి, మే కాలంలో దాదాపు 13 రెట్లు అధికం అని తెలుస్తోంది. ఎన్నికల కమిషన్ (ఇసి) దేశంలో ఏడు దశల ఎన్నికల కార్యక్రమాన్ని ప్రకటించిన రోజు మార్చి 16న ఎంసిసి అమలులోకి వచ్చింది. 2289 కిలో మీటర్ల భారత్, పాకిస్తాన్ అంతర్జాతీయ సరిహద్దును కాపలా కాసే సరిహద్దు భద్రత దళం (బిఎస్ఎఫ్) రూపొందించిన, 'పిటిఐ' వార్తా సంస్థ విశ్లేషించిన డేటా ప్రకారం, మార్చి 16 నుంచి ఇప్పటి వరకు మొత్తం 49 డ్రోన్లను లేదా యుఎవిలను సరిహద్దు భద్రత సంస్థలు కూల్చివేయడం లేదా స్వాధీనం చేసుకోవడం జరిగింది. సరిహద్దు రాష్ట్రం పంజాబ్‌లో గరిష్ఠంగా 47 డ్రోన్ల స్వాధీనం జరిగింది. పంజాబ్‌లోని 13 లోక్‌సభ సీట్లకు జూన్ 1న ఒకే దశలో పోలింగ్ జరగనున్నది. 'భద్రతకు ముప్పు' అయిన ఆ డ్రోన్లలో తక్కిన రెండింటిని రాజస్థాన్‌లోని శ్రీగంగానగర్, బికనేర్ సెక్టార్లలో సరిహద్దు పొడవునా స్వాధీనం చేసుకున్నారు. ఆ సరిహద్దులో కూడా బిఎస్ఎఫ్ కాపలా కాస్తుంటుంది. పంజాబ్‌లో అత్యధికంగా అమృత్‌సర్ సెక్టార్‌లోను, ఆ తరువాత ఫిరోజ్‌పూర్, గురుదాస్‌పూర్, అబొహార్‌లో స్వాధీనం చేసుకున్నట్లు డేటా సూచిస్తోంది. 'ఆ అక్రమ డ్రోన్లు డ్రగ్‌లు, ఆయుధాలు కూడా తెస్తున్నందున పాకిస్తాన్ సరిహద్దు పొడుగునా భద్రతకు తీవ్ర ముప్పు కలిగించే వాటిని కూల్చడానికి లేదా కనిపెట్టడానికి మానవ నిఘా, సాంకేతిక సాధనాలను ఉపయోగిస్తున్నాం. డ్రగ్‌లు, ఒక్కొక్కసారి ఆయుధాలను ప్రవేశపెట్టే ఆ యుఎవిల వల్ల ఎన్నికల ప్రక్రియ దెబ్బ తినకుండా చూసేందుకు మరింతగా నిఘా వేసి ఉంచాలన్న ఇసి ఆదేశాల దృష్ట్యా బిఎస్ఎఫ్, పంజాబ్, రాజస్థాన్ పోలీస్ వంటి సోదర సంస్థలు, వివిధ మాదకద్రవ్య నిరోధక విభాగాలు మొదలైనవి తమ యత్నాలను ముమ్మరం చేశాయి' అని పంజాబ్‌లో బిఎస్ఎఫ్ సీనియర్ అధికారి ఒకరు తెలియజేశారు. భారత, పాకిస్తాన్ అంతర్జాతీయ సరిహద్దు జమ్మూ కాశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్ పొడుగునా విస్తరించి ఉంది. పంజాబ్ ప్రాంతం పాకిస్తాన్‌తో 553 కిలో మీటర్ల సరిహద్దును కలిగి ఉంది. జమ్మూ ప్రాంతంలో 2020లో మొదలైన డ్రోన్ బెడద రికార్డు స్థాయిలో ఇంకా సాగుతూనే ఉంది.

# మెజార్టీ స్థానాలలో గెలువబోతున్నాం: కెటిఆర్



రాజన్న సిరిసిల్ల : పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఈ దేశంలో ప్రాంతీయ పార్టీలే హవా కొనసాగించబోతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇండియా, ఎన్డీఏ కూటమిలకు స్పష్టమైన మెజార్టీ వచ్చే పరిస్థితి లేదు అని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ఇండియా, ఎన్డీఏ కూటమిలో లేని పార్టీలు.. బీఆర్ఎస్, వైఎస్సార్‌సీపీ, బీజూ జనతాదళ్ లాంటి ప్రాంతీయ శక్తులే కేంద్రంలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయి. ఐదు నెలలు టైం పాస్‌గా నడిపింది కాంగ్రెస్ ప్రభుత్వం. ప్రజల సమస్యల పట్ల అవగాహన లేకుండా.. అన్ని చిల్లరమల్లర అంశాలు తీసుకుని మేడిగడ్డ, శ్వేతపత్రాలు, ఫోన్ ట్యాపింగ్ వంటి అంశాలపై ఫోకస్ చేసి ప్రజల దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం యత్నించిందని కేటీఆర్ మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ సైనికులు అద్భుతమైన పోరాట పటిమ ప్రదర్శించారు. ఈ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించబోతున్నాం. తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ అత్యధిక స్థానాల్లో గెలవబోతుంది. ఈనాడైనా ఏనాడైనా బీఆర్ఎస్ పార్టీనే తెలంగాణ ప్రయోజనాలకు శ్రీరామరక్ష అని ప్రజలకు అర్థమైంది. ఆ రెండు పార్టీలు సన్నాయి నొక్కులు నొక్కడానికి, విమర్శలు చేయడానికి, కేసీఆర్‌ను దూషించడానికి పరిమితం అయ్యాయి. తెలంగాణకు ఏం చేయకపోయినా అడ్డగోలు విమర్శలు చేశాయి. వీరి వల్ల ఏం కాదని ప్రజలకు అర్థమైపోయింది. ఈ ఎన్నికల్లో చేసిన కృషి స్థానిక సంస్థల ఎన్నికలకు పునాది కాబోతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు.

**కాంగ్రెస్‌కు ప్రజాక్షేత్రంలో పరాభవం తప్పదు..**

ఈ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీకి అయితే పరిస్థితి బాగుండదు. ఈ ఐదు నెలల్లోనే ఎక్కడ లేని వ్యతిరేకతను మూటగట్టుకుంది. ఐదు నెలల్లోనే అసాధారణ వ్యతిరేకత వచ్చింది. క్షేత్ర స్థాయిలో బాగాలేదు. అడ్డగోలు హామీలిచ్చి నెరవేర్చలేదనే కోపంతో ప్రజలు ఉన్నట్లు పలువురు నాయకులు చెబుతున్నారు. ఈ ఎన్నికల తర్వాతనైనా కాంగ్రెస్ బుద్ధి తెచ్చుకొని 420 హామీలు అమలు చేయకపోతే ప్రజాక్షేత్రంలో పరాభవం తప్పదు అని కేటీఆర్ హెచ్చరించారు.

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డ గులాబీ సైనికులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ బస్సు యాత్రతో ఆదిలాబాద్ నుంచి అలంపూర్ దాకా గులాబీ సైన్యంలో గుండెల నిండా ఆత్మవిశ్వాసం కనబడుతోంది కేటీఆర్ స్పష్టం చేశారు. శాసనసభ ఎన్నికల్లో పరాభవం పాలైనప్పటికీ, రకరకాల కుట్రలు, కుతంత్రాలతో పార్టీలో నుంచి నాయకులు తీసుకోని పోయినప్పటికీ, గ్రామగ్రామనా, ప్రతి పట్టణంలో మొక్కవోని దీక్షతో గులాబీ సైనికులు పని చేశారు. ఒక వైపు క్షేత్ర స్థాయిలో నాయకులు, కార్యకర్తలు బలంగా పని చేశారు. మరోవైపు సోషల్ మీడియాలో ప్రత్యర్థుల దుష్ప్రచారాలు, విమర్శలను తిప్పికొడుతూ అద్భుతంగా పని చేసిన సోషల్ మీడియా వారియర్స్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు. ప్రభుత్వం కేసులు పెట్టే ప్రయత్నం చేసినా చురుకుగా పని చేసి బీఆర్ఎస్ పార్టీ గెలవాల్సిన అవశ్యకతను వివరించారు అని కేటీఆర్ తెలిపారు.

**కేసీఆర్ పోరు బాటతో కార్యకర్తల్లో ఉత్సాహం, జోష్..**

కాంగ్రెస్ ప్రభుత్వం దాడులను, కేసులను, కుట్రలను, కుతంత్రాలను, స్వార్థపరుల రాజకీయ ఎత్తుగడలను తిప్పికొట్టారు. మొక్కవోని ధైర్యంతో ముందుకు పోయాం. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చేపట్టిన కేసీఆర్ బస్సు యాత్ర రాష్ట్ర రాజకీయాలను ఒక మలుపు తిప్పింది. 17 రోజుల బస్సు యాత్రతో జాతీయ పార్టీల నాయకత్వాలు దిగివచ్చాయి. ఏ జిల్లాకు పోయినా, నియోజకవర్గం, పట్టణం పోయినా కేసీఆర్‌కు బ్రహ్మరథం పట్టారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ దాకా గులాబీ సైన్యంలో గుండెల నిండా ఆత్మవిశ్వాసం కనబడుతోంది. గులాబీ సైనికులు రెండు జాతీయ పార్టీలకు ముచ్చెటమలు పట్టించారు. కేసీఆర్ పోరు బాటకు జనం నుంచి వచ్చిన స్పందనతో కార్యకర్తల్లో ఉత్సాహం జోష్ వచ్చింది అని కేటీఆర్ తెలిపారు.

# విపత్తుల ఫలితం 5 లక్షల మందికి నిరాశ్రయం



న్యూఢిల్లీ : భారత్‌లో 2023లో వరదలు, తుపానులు, భూకంపాలు, ఇతర విపత్తుల కారణంగా ఐదు లక్షల మంది ప్రజలు నిరాశ్రయులయ్యారని మంగళవారం విడుదలైన ఒక ప్రపంచ నివేదిక వెల్లడించింది. 2022లోని సంఖ్య కన్నా ఇది బాగా తక్కువ. ఆ ఏడాది సుమారు 25 లక్షల మంది నిరాశ్రయులు అయ్యారు. నిరుడు హిమాలయ ప్రాంత రాష్ట్రాలు హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో ప్రాణాంతక వరదలు అపార విధ్వంసం సృష్టించాయి. నిరుడు అక్టోబర్‌లో సిక్కింలో హిమానీ సరస్సు వరదలకు కారణం కాగా జలవిద్యుత్ డ్యామ్ కూలిపోయి 100 మందికి పైగా దుర్మరణం చెందారు. మరి 80 వేల మందికి పైగా బాధితులయ్యారు. 'అత్యంత వరద బాధిత కేంద్రం'గా గుర్తించిన ఢిల్లీలో 2023 జూలై 9న భారీ వర్షాల అనంతరం యమునా నది పొంగి ప్రవహించడంతో అధికారులు ప్రజలను ఇళ్లలో నుంచి ఖాళీ చేయించవలసి వచ్చింది. జెనీవా కేంద్రంగా గల అంతర్గత నిరాశ్రయ పర్యవేక్షణ కేంద్రం (ఐడిఎంసి) నివేదిక ప్రకారం, దేశ రాజధానిలో సుమారు 27 వేల మంది నిరాశ్రయులు అయ్యారు. జూలై 9న కేవలం 24 గంటల్లో ఢిల్లీలో 153 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. 1982 జూలై 25 తరువాత ఢిల్లీలో ఒక్క రోజులో అత్యధిక వర్షపాతం నమోదైంది. మొత్తంగా దక్షిణాసియాలో 2023లో అంతర్గతంగా సుమారు 37 లక్షల మంది నిరాశ్రయులు అయ్యారు. విపత్తుల వల్ల నిరాశ్రయులు అయినవారి సంఖ్య 36 లక్షలు, 2018 తరువాత అదే కనిష్ఠ సంఖ్య. విపత్తుల వల్ల నిరాశ్రయుల సంఖ్య పతనానికి ఎల్ నినో ప్రభావం కొంత వరకు కారణం అని పరిశోధకులు సూచించారు. ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాకాలంలో సగటు కన్నా తక్కువ వర్షపాతం నమోదైందని, బలహీన తుపాను సీజన్ మరొక కారణమని వారు పేర్కొన్నారు. అయితే, వరదలు, తుపానులు తరచు అవే ప్రాంతాల్లో సంభవించి ప్రజలను నిరాశ్రయులను చేస్తూనే ఉన్నాయి. విపత్తుల వల్ల జనం నిరాశ్రయులు కాకుండా ఏ దేశమూ తప్పించుకోజాదని ఐడిఎంసి డైరెక్టర్ అలెగ్జాండ్రా బిలాక్ పేర్కొన్నారు.

# తెలంగాణలో పోలింగ్ లెక్కలు తేలాయి

## - భువనగిరి టాప్ - హైదరాబాద్ లీస్ట్

పోలింగ్ ఎట్ 66.3 శాతం–2019 పోలింగ్ పర్సెంటేజి 62శాతమే–4శాతం అధికం3,32,16,348మంది లో 2,20,24,806 మంది ఓటు నమోదుభువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో 76.78శాతంహైదరాబాద్ పార్లమెంట్ స్థానంలో 48.48శాతం అత్యల్ప ఓటింగ్అత్యధికంగా నర్సాపూర్ అసెంబ్లి సెగ్మెంట్‌లో 84.25శాతంమలక్‌పేట్ అసెంబ్లి%ఎ% సెగ్మెంట్ పరిధిలో కేవలం 42.76శాతంతో అత్యల్ప పోలింగ్–ఓటర్లకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపిన సీఈవో వికాస్‌రాజ్ హైదరాబాద్, ఆంధ్రప్రభ : తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ 66.3శాతంగా నమోదైంది. ఎన్నికల సంఘం మంగళవారంనాడు రాత్రి తుది పోలింగ్ శాతాన్ని అధికారికంగా వెల్లడించింది. తొలుత పోలింగ్ రోజున ట్రెండ్స్‌ను అంచనా వేసిన ఈసీ 70శాతం దాటనుందని అంచనా వేసినప్పటికీ సమయం పొడిగించిన నేపథ్యంలో 6 గంటల తర్వాత పెద్దగా ఓట్లు పోల్ కాలేదు. దీంతో తుది పోలింగ్ శాతం 66.3శాతానికి పరిమితమైంది. అయితే 2019లోక్‌సభ ఎన్నికల్లో నమోదైన 62.77శాతాన్ని అధిగమించడం విశేషం. .17లోక్‌సభ నియోజకవర్గాలలో 3,32,16,348మంది ఓటర్లకుగానూ 2,20,24,806మంది ఓటర్లు ఓటేశారు. ఇది మొత్తంగా 66.3శాతానికి చేరుకుంది. 2,18,14,035 మంది ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని నేరుగా ఓటేయగా, 2,10,771మంది పోస్టల్ బ్యాలెట్, హోంఓటింగ్ విధానంలో పోలింగ్‌లో పాల్గొన్నారు. అత్యధికంగా భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో 76.78శాతం పోలింగ్ జరగ్గా, హైదరాబాద్‌లో 48.48శాతం అత్యల్ప ఓటింగ్ నమోదైంది.

**నియోజకవర్గాల వారీగా పోలింగ్ శాతం** ఆదిలాబాద్ 74.03భువనగిరి 76.78చేవెళ్ల 56.50హైదరాబాద్ 48.48కరీంనగర్ 72.54ఖమ్మం 76.09మహబూబాబాద్ 71.85మహబూబ్‌నగర్ 72.43మల్కాజ్‌గిరి 50.78మెదక్ 75.09నాగర్‌కర్నూలు 69.46నల్గొండ 74.02నిజామాబాద్ 71.92పెద్దపల్లి 67.87సికింద్రాబాద్ 49.04వరంగల్ 68.86జహీరాబాద్ 74.63నర్సాపూర్ అసెంబ్లి సెగ్మెంట్‌లో 84.25శాతం పోలింగ్ నమోదై మొదటి స్థానంలో నిల్చింది.

మలక్‌పేట్ అసెంబ్లి సెగ్మెంట్ పరిధిలో కేవలం 42.76శాతంతో అత్యల్ప పోలింగ్ శాతం నమోదైంది. ఇక ఓటర్లు ఎక్కువగా ఓటింగ్‌లో పాల్గొన్న పెద్ద నియోజకవర్గంగా మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానం నిలిచి 3,85,149మంది ఓటర్లు ఇక్కడ ఓటేశారు. అత్యల్ప సంఖ్యలో ఓటర్లు భద్రాచలం నియోజకవర్గంలో 1,05,383 మంది పోలింగ్‌లో పాల్గొని ఓటేశారు. అయితే ఎండ తీవ్రత, వరుస సెలవులు ఉన్నప్పటికీ ఎన్నికల సిబ్బంది, ఎన్నికల సంఘం తీసుకున్న చర్యల కారణంగానే హైదరాబాద్ మినహా రాష్ట్రమంతటా పోలింగ్ సంతృప్తికర స్థాయిలోనే జరిగిందని సీఈవో వికాస్‌రాజ్ పేర్కొన్నారు. ఎన్నికల సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపి అభినందించారు. ఓటింగ్‌లో పాల్గొన్న ఓటర్లకు, సిబ్బందికి, అన్ని వర్గాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సీసీటీవీ పర్యవేక్షణలో ఈవీఎంలను భద్రపర్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో వచ్చే నెల 4న రాష్ట్రంలో ఏర్పాటు చేసిన 34 కౌంటింగ్ కేంద్రాలలో ఓట్ల లెక్కింపు జరుగుతందని తెలిపారు. తెలంగాణలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ శాతం 65.67శాతానికి పెరిగింది. తుది పోలింగ్ వివరాలను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ వెల్లడించారు. అత్యధికంగా భువనగిరిలో 76.78శాతం పోలింగ్ నమోదైందని.. అత్యల్పంగా హైదరాబాద్‌లో 48.48శాతం నమోదైనట్లు ప్రకటించారు. నర్సాపూర్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో అత్యధికంగా 84.25శాతం, మలక్‌పేట అసెంబ్లీ సెగ్మెంట్‌లో అత్యల్పంగా 42.76శాతం నమోదైందని చెప్పారు. 2019 లోక్‌సభ ఎన్నికలతో పోలిస్తే 3శాతం పోలింగ్ పెరిగిందన్నారు. జూన్ 4న 34 కేంద్రాల్లో ఓట్ల లెక్కింపును నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆదిలాబాద్‌లో 74.03శాతం, చేవెళ్లలో 56.40, కరీంనగర్‌లో 72.54, ఖమ్మంలో 76.09శాతం, మహబూబాబాద్‌లో 72.43శాతం, మల్కాజ్‌గిరిలో 50.78శాతం, మెదక్‌లో 75.09శాతం, నాగర్ కర్నూల్‌లో 69.46శాతం, నల్గొండలో 74.02శాతం, నిజామాబాద్‌లో 71.92శాతం, పెద్దపల్లిలో 67.87శాతం, సికింద్రాబాద్‌లో 49.04శాతం, వరంగల్‌లో 68.86శాతం, జహీరాబాద్‌లో 74.63శాతం పోలింగ్ నమోదైందని సీఈవో వికాస్ రాజ్ వివరించారు. ఇక కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో 51.61శాతం పోలింగ్ నమోదైందని వెల్లడించారు

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V, RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com